www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 4 సంచిక -201 శనివారం 7 నవంబర్ 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు 8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

ఓటర్లకు మరో అవకాశం!

తెలంగాణ సహా ఏడు రాష్ట్రాల్లో

గల్లంతైన పేర్లకు మళ్లీ చోటు

అర్హులెవరూ ఓటు హక్కు కోల్పోకుండా

చర్యలు: కేంద్ర ఎన్నికల సంఘం



2లో

కొడంగల్ అభివృద్ధికి రూ.9,100 కోట్లు!

- మూడు రోజుల పాటు సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన..

13 అభివృద్ధి పనులకు శ్రీకారం

హైదరాబాద్,నవంబర్ 6 (ప్రజావినికిడి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన సొంత నియోజకవర్గమైన కొడంగల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. నవంబరు 7 నుంచి 9వ తేదీ వరకు మూడు రోజుల పాటు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా సుమారు రూ.9,100 కోట్లతో చేపట్టనున్న 13 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు, పూర్తయిన పది ప్రభుత్వ భవనాలను ప్రారంభించనున్నారు.ఈ అభివృద్ధి పనుల్లో రూ.5,060 కోట్లతో రేడియల్ రోడ్డు2 నిర్మాణం, రూ.2,100 కోట్లతో మహబూబ్‌నగర్‌నారాయణపేటకొడంగల్ ఎత్తిపోతల పథకం రెండో దశ ఉన్నాయి. అలాగే రూ.1,410 కోట్లతో 223 బీటీ రహదారుల పనులు చేపట్టనున్నారు. వ్యవసాయం, విద్య, వైద్యం, రవాణా, పరిశ్రమల రంగాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. మిగతా2లో...



నేడే పరిషత్ ఎన్నికల ఓట్ల లెక్కింపు!

ఉదయం 8 గంటలకు ప్రారంభం..

రాష్ట్రవ్యాప్తంగా 365 కేంద్రాల్లో కౌంటింగ్

9,062 బల్లల ఏర్పాటు.. 30 వేల మందికిపైగా సిబ్బంది విధులు

70.72 శాతం పోలింగ్ నమోదు.. మూడు అంచెల భద్రత



2లో

బంగాళాఖాతంలో మరో అల్పపీడనం!

ఈ నెల 13న ఏర్పడే అవకాశం.. 15 నాటికి వాయుగుండంగా బలపడుతుందా?

తమిళనాడు తీరం వైపు పయనించే అవకాశాలపై ఉత్కంఠ




2లో

తుపాన్ నష్టంపై కేంద్రానికి చంద్రబాబు లేఖ!

తక్షణ సాయంగా నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి

మురసు తుపాన్‌తో రూ.1,919.59 కోట్ల నష్టం అంచనా




2లో

బాంబే హైకోర్టుకు బాంబు బెదిరింపు ఈ-మెయిల్

బీఎస్ఈ, నటుడు అమితాబ్ బచ్చన్ నివాసం, రేస్‌కోర్స్ కూడా లక్ష్యంగా హెచ్చరికలు

అప్రమత్తమైన ముంబై పోలీసులు.. అనుమానితుడి కోసం దర్యాప్తు



2లో

దీపావళి వేడుకల్లో బాధ్యత మరవొద్దు..

- సుప్రీంకోర్టు కీలక సూచనలు



2లో

ప్రభుత్వ భూముల వేలానికి సర్కార్ సిద్ధం!

ఆదాయ వనరుల పెంపునకు భట్టి విక్రమార్క ఆదేశాలు



హైదరాబాద్,నవంబర్ 6 (ప్రజావినికిడి): రాష్ట్ర ఆదాయ వనరులను పెంచే లక్ష్యంతో ప్రభుత్వ భూముల వేలం, ల్యాండ్ పూలింగ్, పారిశ్రామిక భూముల క్రమబద్ధీకరణ ప్రక్రియ లను వేగవంతం చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశిం చారు. శుక్రవారం సచివాలయంలో నిర్వహిం చిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో రాష్ట్ర ఆదాయ సమీకరణపై సమీక్షించారు. మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో ల్యాండ్ పూలింగ్‌కు అనువైన భూములను గుర్తించాలని సూచించారు. అజామాబాద్, బాలానగర్, హఫీజ్‌పేట పారిశ్రామిక ప్రాంతాల్లో భూముల క్రమబద్ధీకరణ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. హెచ్ఎండీఏ, టీజీఐఐసీ ఆధీనంలోని వేలానికి అనువైన భూములను గుర్తించి, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. వేలానికి సిద్ధంగా ఉన్న భూములు, ప్లాట్ల వివరాలతో వచ్చే వారంలోగా కార్యాచరణ రూపొందించాలని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ భూములు, లేఅవుట్లు, ప్లాట్ల వివరాలను ఒకే వేదికపై అందుబాటులో ఉంచేందుకు ప్రత్యేక డిజిటల్ డ్యాష్ బోర్డు ఏర్పాటు చేయాలని భట్టి విక్రమార్క సూచించారు. ప్రభుత్వ ఆస్తులను మిగతా2లో...



గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఎస్టీ కమిషన్ ఉండాలి!

- సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి
- ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక కమిషన్ల ఏర్పాటును స్వాగతించిన కల్వకుంట్ల కవిత

హైదరాబాద్,నవంబర్ 6(ప్రజావినికిడి): ; తెలంగాణలో ఎస్సీ, ఎస్టీలకు వేర్వేరు కమిషన్లు ఏర్పాటు చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్వాగతించారు. తమ పార్టీ చేసిన డిమాండ్‌కు ప్రభుత్వం స్పందించి ఈ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఎస్సీ, ఎస్టీలకు ఉమ్మడి కమిషన్ ఏర్పాటు

మిగతా2లో...

పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం!

సాగునీటి రంగంలో చరిత్రలో నిలిచిపోయేలా పనులు

డిండి ఎత్తిపోతల పథకం పనులు వేగవంతం.. పలు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు, చెక్‌డ్యామ్‌లకు మంజూరు

మిర్యాలగూడలో రూ.33 కోట్లతో నిర్మించిన 560 డబుల్ బెడ్‌రూం ఇళ్ల ప్రారంభోత్సవం



మిర్యాలగూడ,నవంబర్ 6 (ప్రజావినికిడి): ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేసి రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందిస్తామని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి రంగంలో చరిత్రలో నిలిచిపోయేలా ప్రాజెక్టుల నిర్మాణం, కాల్వల

మిగతా2లో...

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

ఓటర్లకు మరో అవకాశం!

న్యూఢిల్లీ,నవంబర్ 6 (ప్రజావినికిడి): ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు గల్లంతైన అర్హులైన ఓటర్లకు భారత ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించింది. గైర్హాజరు, వలస, మరణం, నకిలీ ఓటర్లుగా గుర్తించి జాబితా నుంచి తొలగించిన వారికి తుది జాబితాలో పేరు చేర్చుకునేందుకు అవకాశం కల్పిస్తూ శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది.ఢిల్లీ, మహారాష్ట్ర, హర్యానా, ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్, తెలంగాణ, నాగాలాండ్ రాష్ట్రాలకు ఈ ఆదేశాలు వర్తిస్తాయి. అర్హులైన ఏ ఒక్కరూ ఓటు హక్కు కోల్పోకుండా చూడటంతోపాటు నకిలీ ఓటర్ల నమోదు జరగకుండా పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఎన్నికల సంఘం అధికారులను ఆదేశించింది.గణన పత్రాలు అందినప్పటికీ తిరిగి సమర్పించకపోవడంతో ముసాయిదా జాబితాలో పేరు చేరని వారు మళ్లీ గణన పత్రాలను సమర్పించవచ్చు. గతంలో ఉన్న నివాసంలోనే ఉంటున్నవారు ఆలస్యానికి కారణాన్ని వివరిస్తూ ప్రకటనతో పాటు గణన పత్రం అందించాలి. రాష్ట్రంలోనే మరో ప్రాంతానికి నివాసం మార్చుకున్నవారు ఫారం-8 సమర్పించాల్సిన అవసరం లేదు. కొత్త చిరునామా, అసెంబ్లీ నియోజకవర్గ వివరాలతో అనుబంధం-సి ప్రకటన, చిరునామా ధ్రువీకరణ పత్రంతో గణన పత్రాన్ని సమర్పించాలి.ఇప్పటికే కొత్త ఓటు నమోదు కోసం ఫారం-6 సమర్పించిన వారు మళ్లీ గణన పత్రం, ప్రకటన ఇవ్వాల్సిన అవసరం లేదని ఈసీ స్పష్టం చేసింది. సంబంధిత ఓటర్లను గుర్తించి సంప్రదించేందుకు బూత్ స్థాయి అధికారులు రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లతో సమన్వయం చేసుకోవాలని సూచించింది. ఇంటింటికీ వెళ్లడంతోపాటు పొరుగువారు, కుటుంబ సభ్యులు, కాలనీ సంక్షేమ సంఘాల ద్వారా వివరాలు సేకరించాలని ఆదేశించింది.

బంగాళాఖాతంలో మరో అల్పపీడనం!

విశాఖపట్నం,నవంబర్ 6 (ప్రజావినికిడి):
బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. 11న ఆగ్నేయ బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న అండమాన్ సముద్ర ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. దీని ప్రభావంతో నవంబరు 13 నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడుతుందని అంచనా వేసింది. అనంతరం అది పశ్చిమ వాయవ్య దిశగా పయనించి 15వ తేదీ నాటికి నైరుతి బంగాళాఖాతంలోకి ప్రవేశించే అవకాశం ఉందని పేర్కొంది.అయితే అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారుతుందా? తమిళనాడు తీరం వైపు పయనిస్తుందా? అన్న అంశాలపై ప్రస్తుతం స్పష్టత లేదని వాతావరణ శాఖ తెలిపింది. కొన్ని వాతావరణ నమూనాలు 15వ తేదీ నాటికి వాయుగుండంగా బలపడే అవకాశాన్ని సూచిస్తున్నప్పటికీ, దాని తీవ్రత, దిశపై మరికొన్ని రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అధికారులు ఈ వ్యవస్థ కదలికలను నిశితంగా పరిశీలిస్తున్నారు.

దీపావళి వేడుకల్లో బాధ్యత మరవొద్దు..

న్యూఢిల్లీ,నవంబర్ 6 (ప్రజావినికిడి): ఢిల్లీతోపాటు పరిసర ప్రాంతాల్లో పెరుగుతున్న వాయు కాలుష్యంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. కాలుష్య నియంత్రణకు తక్షణ, మధ్యకాలిక, దీర్ఘకాలిక చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. వాహనాల నుంచి వెలువడే పొగ కాలుష్యానికి ప్రధాన కారణమని పేర్కొంది.ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం శుక్రవారం ఈ అంశంపై విచారణ చేపట్టింది. ఢిల్లీలో గాలి నాణ్యత సూచీ 400కు చేరువ కావడంపై ఆందోళన వ్యక్తం చేసింది. ఢిల్లీతోపాటు ఘజియాబాద్, గురుగ్రామ్, ఫరీదాబాద్, గ్రేటర్ నోయిడా నుంచి పెద్ద సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయని, ప్రజా రవాణాను బలోపేతం చేయాలని సూచించింది.పంట వ్యర్థాలను తగులబెట్టకుండా రైతులకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలని, వాటి కొనుగోలు ధరను ముందుగానే ప్రకటించాలని కేంద్రానికి తెలిపింది. గ్రామ పంచాయతీల ద్వారా సేకరణ, నిల్వ వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచించింది.కేంద్రం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి కాలుష్య నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. పారిశ్రామిక ఉద్గారాలు, వాహన కాలుష్యం, నిర్మాణ వ్యర్థాలు, రోడ్ల దుమ్ము, పంట వ్యర్థాల దహనంపై చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గురువారం ఢిల్లీ కాలుష్యంలో పంట వ్యర్థాల దహనం వాటా 14 శాతంగా ఉందని వెల్లడించారు.పాఠశాలల మూసివేత, ఆన్‌లైన్ తరగతుల నిర్వహణపై నిపుణుల అభిప్రాయాల ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని సుప్రీంకోర్టు తెలిపింది. తదుపరి విచారణను నవంబర్ 16కు వాయిదా వేసింది. శుక్రవారం ఢిల్లీలో గాలి నాణ్యత సూచీ 391గా నమోదైంది. రోహిణిలో అత్యధికంగా 475గా నమోదుకాగా, ఐఐటీ ఢిల్లీ ప్రాంతంలో 472గా నమోదైంది.

బాంబే హైకోర్టుకు బాంబు బెదిరింపు ఈ-మెయిల్

ముంబై,నవంబర్ 6 (ప్రజావినికిడి): బాంబే హైకోర్టుకు బాంబు బెదిరింపులతో కూడిన ఈ-మెయిల్ రావడంతో ముంబైలో భద్రతా ఆందోళన నెలకొంది. శుక్రవారం వచ్చిన ఈ సందేశంలో బాంబే హైకోర్టుతోపాటు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ), వర్లీ రేస్‌కోర్స్, బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ నివాసమైన 'జల్సా'ను పేల్చివేస్తామని హెచ్చరించినట్లు పోలీసులు వెల్లడించారు.ఈ-మెయిల్ అందిన వెంటనే ముంబై పోలీసులు, బాంబు గుర్తింపు, నిర్వీర్య బృందాలు, భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. ఆయా ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఎలాంటి అనుమానాస్పద వస్తువులు, పేలుడు పదార్థాలు లభించలేదని పోలీసులు తెలిపారు. ఈ బెదిరింపులు కేవలం భయపెట్టేందుకే చేసినవా అనే కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నారు.ఈ-మెయిల్ పంపిన వ్యక్తి వివరాలు తెలుసుకునేందుకు సైబర్ పోలీసులు ప్రయత్నిస్తున్నారు. సందేశం పంపిన వారి ఐపీ చిరునామాను గుర్తించే పనిలో ఉన్నారు. ఇటీవల మహారాష్ట్రలోని పలు న్యాయస్థానాలకు కూడా ఇలాంటి బెదిరింపు సందేశాలు రావడంతో తాజా ఘటనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు.

ప్రభుత్వ భూముల వేలానికి సర్కార్ సిద్ధం!

(మొదటి పేజీ తరువాయి)

సమర్థంగా వినియోగించుకుంటూ పారదర్శకంగా ఆదాయం పెంచాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో మంత్రులు శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కొడంగల్ అభివృద్ధికి రూ.9,100 కోట్లు!

(మొదటి పేజీ తరువాయి)

కొడంగల్‌లో రూ.123 కోట్లతో వ్యవసాయ కళాశాల, రూ.118.80 కోట్లతో పది తెలంగాణ పబ్లిక్ పాఠశాలలు ఏర్పాటు చేయనున్నారు. కొడంగల్, కోస్గి, మద్దూరులో ఆధునిక బస్టాండ్ల నిర్మాణంతో పాటు నైపుణ్యాభివృద్ధి కేంద్రం, సమీకృత కార్యాలయ సముదాయాన్ని నిర్మించనున్నారు. లగచర్ల పారిశ్రామిక కారిడార్‌లో రూ.81 కోట్లతో పామాయిల్ పరిశ్రమ ఏర్పాటు చేయనున్నారు.పర్యటనలో భాగంగా హకీంపేటలో రైతుమేళా, పారిశ్రామిక ప్రదర్శనను సీఎం ప్రారంభించనున్నారు. పారిశ్రామికవేత్తలు, రైతులతో సమావేశమై అభివృద్ధి ప్రణాళికలపై చర్చించనున్నారు. నవంబరు 9న హకీంపేటలో నిర్వహించే భారీ రైతు బహిరంగ సభకు సుమారు 50 వేల మంది రైతులు హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ పర్యటనతో కొడంగల్ ప్రాంతంలో అభివృద్ధి పనులకు మరింత ఊతం లభించనుంది.

నేడే పరిషత్ ఎన్నికల ఓట్ల లెక్కింపు!

విజయవాడనవంబర్ 6 (ప్రజావినికిడి): ఆంధ్రప్రదేశ్‌లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు నేడే జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా శనివారం ఉదయం 8 గంటలకు 365 కేంద్రాల్లో కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇందుకోసం రాష్ట్ర ఎన్నికల సంఘం విస్తృత ఏర్పాట్లు చేసింది. మొత్తం 9,062 కౌంటింగ్ బల్లలను సిద్ధం చేయగా, 11,002 మంది పర్యవేక్షకులు, 28,692 మంది కౌంటింగ్ సహాయకులు, ఇతర సిబ్బందిని నియమించారు. **తొలుత పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు** కౌంటింగ్ ప్రక్రియలో ముందుగా పోస్టల్ బ్యాలెట్లను లెక్కిస్తారు. అనంతరం అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ పెట్టెలను తెరిచి ఓట్ల లెక్కింపు చేపడతారు. ఎంపీటీసీ ఎన్నికలకు ఉపయోగించిన గులాబీ రంగు బ్యాలెట్ పత్రాలు, జడ్పీటీసీ ఎన్నికలకు ఉపయోగించిన తెలుపు రంగు బ్యాలెట్ పత్రాలను వేర్వేరుగా విభజి స్తారు. వాటిని 25 చొప్పున కట్టలుగా తయారు చేసి, విడివిడిగా కలిపిన తర్వాత లెక్కిస్తారు. మొత్తం బల్లల్లో సగం జడ్పీటీసీ, మిగిలిన సగం ఎంపీటీసీ ఓట్ల లెక్కిం పునకు కేటాయించారు. ఒక్కో బల్లపై ప్రతి విడతలో వెయ్యి బ్యాలెట్లను లెక్కించనున్నారు. **70.72 శాతం పోలింగ్ నమోదు** నవంబరు 5న రాష్ట్రవ్యాప్తంగా 577 జడ్పీటీసీ, 7,707 ఎంపీటీసీ స్థానాలకు పోలింగ్ నిర్వహించారు. ఈ ఎన్నికల్లో 70.72 శాతం ఓటింగ్ నమోదైంది. 2021లో జరిగిన గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి 9.81 శాతం అధికంగా పోలింగ్ నమోదైనట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. విశాఖపట్నం జిల్లాలో అత్యధికంగా 82.51 శాతం, అల్లూరి సీతారామరాజు జిల్లాలో అత్యల్పంగా 62.01 శాతం ఓటింగ్ నమోదైంది. మరోవైపు 77 జడ్పీటీసీ, 2,051 ఎంపీటీసీ స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. **రీపోలింగ్ కూడా పూర్తి** మురసు తుపాను ప్రభావంతో తూర్పుగో దావరి జిల్లాలోని గోపాలపురం, ఏలూరు జిల్లాలోని బుట్టాయగూడెం, జీలుగుమిల్లి, పోలవరం, వేలేరుపాడు మండలాల్లో వాయిదా పడిన పోలింగ్‌ను నవంబరు 6న నిర్వహించారు. అలాగే అనంతపురం, కర్నూలు, శ్రీకాకుళం, మార్కాపురం, పల్నాడు జిల్లాల్లోని ఏడు పోలింగ్ కేంద్రాల్లో వివిధ కారణాలతో తిరిగి పోలింగ్ నిర్వహించారు. ఈ ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో నేడు ఓట్ల లెక్కింపునకు అధికారులు సిద్ధమయ్యారు. **కౌంటింగ్ కేంద్రాల వద్ద భారీ భద్రత** ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 19,885 మంది పోలీసులతో మూడు అంచెల భద్రత ఏర్పాటు చేశారు. కౌంటింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు, సమస్యా త్మక ప్రాంతాల్లో డ్రోన్లు, పోలీసుల శరీరాలకు అమర్చిన కెమెరాలతో నిఘా కొనసాగించనున్నారు. బ్యాలెట్ పెట్టెలను స్ట్రాంగ్ రూముల నుంచి కౌంటింగ్ కేంద్రాల కు భారీ భద్రత మధ్య తరలించారు. **మధ్యాహ్నం నుంచి ఫలితాలపై ఉత్కంఠ** బ్యాలెట్ పత్రాలతో ఓట్ల లెక్కింపు జరగనున్నందున ఫలితాలు విడతలవారీగా వెలువడనున్నాయి. మధ్యాహ్నం నుంచి స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఎంపీటీసీ ఫలితాలు ముందుగా, జడ్పీటీసీ ఫలితాలు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉందని అంచనా. రాత్రి వరకు కొన్ని స్థానాల ఫలితాలు వెలువడే అవకాశముంది. వేలాది మంది అభ్యర్థుల రాజకీయ భవితవ్యాన్ని తేల్చ నున్న ఈ కౌంటింగ్‌పై రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది.

తుపాన్ నష్టంపై కేంద్రానికి చంద్రబాబు లేఖ!

అమరావతి,నవంబర్ 6 (ప్రజావినికిడి): ;వరుస తుపాన్లతో తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు తక్షణ ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాకు లేఖ రాశారు. మురసు తుపాన్ కారణంగా రాష్ట్రానికి ప్రాథమిక అంచనాల ప్రకారం రూ.1,919.59 కోట్ల నష్టం వాటిల్లిందని వివరించారు. అక్టోబరు 27న వచ్చిన అర్నబ్ తుపాన్ నష్టం నుంచి రాష్ట్రం కోలుకోకముందే మరో తుపాన్ విరుచుకుపడటంతో రైతులు, మత్స్యకారులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు.**1.86 లక్షల మంది రైతులకు నష్టం**మురసు తుపాన్ ప్రభావంతో 1,43,122 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయని, 1,86,063 మంది రైతులు నష్టపోయారని చంద్రబాబు లేఖలో పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి రూ.874.96 కోట్ల నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. ఉద్యాన పంటలు 6,504.38 హెక్టార్లలో దెబ్బతినగా, 12,178 మంది రైతులకు నష్టం జరిగింది. ఈ రంగంలో రూ.337.10 కోట్ల నష్టం అంచనా వేశారు.**అనేక రంగాలపై తుపాన్ ప్రభావం**పశు సంవర్ధక, ఆక్వా, గృహ నిర్మాణం, సాగునీరు, విద్యుత్, పంచాయతీరాజ్, విద్య, వైద్య రంగాల్లోనూ భారీ నష్టం జరిగినట్లు కేంద్రానికి వివరించారు. వరద నీరు తగ్గిన తర్వాత పూర్తిస్థాయి నష్టం అంచనా వేస్తామని, 15 రోజుల్లో సమగ్ర నివేదిక సమర్పిస్తామని తెలిపారు. రైతులు, మత్స్యకారులు, ఇళ్లు దెబ్బతిన్న కుటుంబాలకు తక్షణ సహాయం అందించడంతో పాటు దెబ్బతిన్న మౌలిక వసతుల పునరుద్ధరణకు కేంద్రం నిధులు విడుదల చేయాలని కోరారు.**ప్రజలకు అండగా ప్రభుత్వం** తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని చంద్రబాబు తెలిపారు. విద్యుత్ సరఫరా, రహదారులు, ఇతర అత్యవసర సేవలను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కేంద్రం నుంచి తక్షణ ఆర్థిక సాయం అందితే బాధితులకు ఉపశమనం కలగడంతో పాటు రాష్ట్రంలో సాధారణ పరిస్థితులు నెలకొల్పేందుకు వీలవుతుందని లేఖలో వివరించారు.

గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఎస్టీ కమిషన్ ఉండాలి!

(మొదటి పేజీ తరువాయి)

చేయడంతో రెండు వర్గాల సమస్యలకు పూర్తిస్థాయిలో న్యాయం జరగలేదని అభిప్రాయపడ్డారు. ఎస్సీలు ఎదుర్కొంటున్న అణచివేత, దౌర్జన్యాలు ఒకవైపు ఉంటే.. ఆదివాసీలు, గిరిజనులు అడవుల నుంచి దూరమయ్యే పరిస్థితులు మరోవైపు ఉన్నాయని అన్నారు. జల్‌జంగల్‌జమీన్‌పై గిరిజనుల హక్కులకు ముప్పు ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు కానున్న ఎస్టీ కమిషన్ గిరిజనుల ఆకాంక్షలకు ప్రతీకగా నిలవాలని కవిత సూచించారు. గిరిజనుల హక్కుల పరిరక్షణతో పాటు వారి ఆత్మగౌరవం, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.
గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యేకంగా పరిశీలించి పరిష్కరించేలా కమిషన్ పనిచేయాలని పేర్కొన్నారు. కాగా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన నవంబరు 5న జరిగిన కేబినెట్ సమావేశంలో ఉమ్మడి ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను రద్దు చేసి రెండు ప్రత్యేక కమిషన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న 2003 చట్టాన్ని రద్దు చేసి, 2026లో కొత్త చట్టాలు తీసుకురావడానికి ముసాయిదా ఆర్డినెన్స్‌కు ఆమోదం తెలిపారు. ఒక్కో కమిషన్‌లో చైర్మన్‌తో పాటు ఐదుగురు సభ్యులు ఉండనున్నారు.

పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం!

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి పనులను చేపడుతోందని తెలిపారు. శు క్రవారం మిర్యాలగూడలోని గుమస్తా కాలనీలో రూ.33 కోట్ల వ్యయంతో నిర్మించిన 560 డబుల్ బెడ్‌రూం ఇళ్లను శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, నల్లగొండ ఎంపీ రఘువీర్‌రెడ్డి, ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం పనులను వేగవంతం చేస్తామని స్పష్టం చేశారు. జిల్లాలోని బస్వాపూర్, ధర్మారెడ్డికాల్వ, పిలాయిపల్లి ప్రాజెక్టులతో పాటు మిర్యాలగూడలోని తోపుచర్ల, కేశవాపురం, కొండ్రపోలు, దున్నపోతులగండి ఎత్తిపో తల పథకాల పనులను పూర్తి చేస్తామని ప్రకటించారు. దామ రచర్లలోని శాంతినగర్, వేము లపల్లిలోని రావులపెంట వాగులపై చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. వజీరాబాద్ ప్రధాన కాల్వ లైనింగ్ పనులను కూడా చేపట్టనున్నట్లు వెల్లడించారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడు తూ డబుల్ బెడ్‌రూం ఇళ్లను పూర్తిస్థాయిలో లబ్ధిదారు లకు అందజేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రవ్యా ప్తంగా అసంపూర్తిగా ఉన్న 3,600 డబుల్ బెడ్‌రూం ఇళ్లలో మిగిలిన వెయ్యి ఇళ్ల నిర్మాణా లను పూర్తి చేసి పేదలకు అందించాలని సూచించారు.

అక్రమ ఐవీఎఫ్ కేంద్రాలపై ఉక్కుపాదం!

నిబంధనలు ఉల్లంఘిస్తే
శాశ్వతంగా రిజిస్ట్రేషన్లు రద్దు
అక్రమ అండాల సేకరణ ముఠాతో
సంబంధాలున్న కేంద్రాలపై సమగ్ర విచారణ
బాధ్యులైన వైద్యుల లైసెన్సుల రద్దుకూ
చర్యలు: మంత్రి దామోదర్ రాజనర్సింహ

హైదరాబాద్,,నవంబర్ 6 (ప్రజావినికిడి): సంతానలేమితో బాధపడుతున్న దంపతులను లక్ష్యంగా చేసుకుని ఐవీఎఫ్ కేంద్రాల ముసుగులో జరుగుతున్న అక్రమాలు, దోపిడీకి అడ్డుకట్ట వేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే ప్రైవేట్ ఐవీఎఫ్ కేంద్రాల రిజిస్ట్రేషన్లను శాశ్వతంగా రద్దు చేసేలా చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. కోఠిలోని టీజీఎంఎస్ఐడీసీ కార్యాలయంలో ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో ఇటీవల



వెలుగులోకి వచ్చిన అండాల అక్రమ సేకరణ వ్యవహారంపై చర్చించారు. ఈ అక్రమాలతో సంబంధం ఉన్న వ్యక్తులు, సంస్థలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.అక్రమాల్లో భాగస్వాములైన వైద్యుల లైసెన్సులను శాశ్వతంగా రద్దు చేసే అంశంపై రాష్ట్ర, జాతీయ వైద్య మండళ్లతో సంప్రదింపులు జరపాలని సూచించారు. పోలీసుల దర్యాప్తునకు ఆరోగ్యశాఖ అధికారులు పూర్తిస్థాయిలో సహకరించాలని ఆదేశించారు. సరోగసీ, సహాయక పునరుత్పత్తి సాంకేతికత (ఏఆర్‌టీ) చట్టాలను మరింత పటిష్ఠంగా అమలు చేసేందుకు నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలను అధ్యయనం చేసి, కేంద్ర చట్టాల పరిధిలో అదనపు నియంత్రణ చర్యలు చేపట్టే అవకాశాలను పరిశీలించాలని సూచించారు.ప్రైవేట్ ఐవీఎఫ్ కేంద్రాలపై నిరంతర నిఘా కొనసాగించాలని, అవసరమైనప్పుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. ఐవీఎఫ్ చికిత్సలో వినియోగించే మందుల తయారీ నుంచి విక్రయాల వరకు డ్రగ్ కంట్రోల్ అధికారులు పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. చికిత్స పేరుతో దంపతులపై అనవసర ఆర్థిక భారం మోపడం, వారిని మోసం చేయడం సహించబోమని హెచ్చరించారు. గతంలో సృష్టి ఫెర్టిలిటీ కేంద్రంలో జరిగిన అక్రమాలను అరికట్టినట్లుగానే, తాజాగా అండాల అక్రమ సేకరణ ముఠా వ్యవహారంలోనూ కఠినంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. మరోవైపు సామాన్యులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ రంగంలో ఐవీఎఫ్ సేవలను మరింత విస్తరించాలని ఆదేశించారు.

అధిక ధరలకు బియ్యం అమ్మే వారిపై చర్య తీసుకోవాలి.

సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ డిమాండ్

కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):
ఎల్ నినో అనే కారణాన్ని చూపి గత కాలంలో పండిన పంట నుండి వచ్చిన బియ్యము అప్పటి రేటు ప్రకారం అమ్మకుండా దిగుబడి తక్కువ ఉందని ప్రచారం చేసి బియ్యం ను అధిక ధరలకు అమ్ముకుంటున్నారని ఇది ముమ్మాటికి ప్రజలను మోసం చేయడమేనని కావున అధిక ధరలకు అమ్మే వ్యాపారస్తుల పై చర్యలు తీసుకోవాలని నేడు సిపిఐ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్టలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ అలాగే రాష్ట్ర సమితి సభ్యులు ఏసురత్నం మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం బియ్యంను నిర్ణయించిన ధరలకే అమ్మాలని నిన్న చేసిన ప్రకటనను సిపిఐ గా స్వాగతిస్తున్నామని కానీ బియ్యం



అమ్మే వ్యాపారస్తులు విజిలెన్స్ అధికారులు ఎక్కడ దాడి చేస్తారోనని సాయంత్రం వేళ అధిక ధరలకు అమ్ముకుంటూ ఉదయం సమయంలో షాపులు మూసివేసి ఉంచుతున్నారని కావున అధికారులు వారిపై నిరంతర నిఘాను ఏర్పాటు చేసి అధిక ధరలకు అమ్మే వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వమే ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు రేషన్ మరియు నిత్యవసర వస్తువులను అమ్మితే అటు ప్రజలకు ఇటు ప్రభుత్వానికి ఉపయోగకరంగా ఉంటుందని ఆ దిశగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆలోచించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బియ్యం బ్లాక్ మార్కెట్ చేసిన వారి పైన కేసు నమోదు చేయాలని సిపిఐ గా బ్లాక్ మార్కెట్ దందాలపై కూడా దాడులు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ రాష్ట్ర సమితి సభ్యులు కే ఏసురత్నం మండల సహాయ కార్యదర్శి హరినాథ్ రావు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, ప్రజానాట్య మండల అధ్యక్షుడు బాబు,ఏఐవైఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు ప్రవీణ్ కీర్తి సిపిఐ నాయకులు జానకిరామ్ ఇమామ్,నారాయణ,నరసింహ మరియు ప్రవీణ్ పాల్గొన్నారు.


పంట ధ్వంసం చేసిన గిరిజనేతరుల పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

జీఎస్పీ ములుగు జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్

ధ్వంసం చేసిన పంటకు నష్టపరిహారం చెల్లించాలి



వాజేడు,నవంబర్ 7,(ప్రజావినికిడి):



ఆరుగుంటపల్లిలో ఆదివాసి మహిళా రైతు పంట ధ్వంసం చేసిన గిరిజనేతరుల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని,జి.ఎస్.పి ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ డిమాండ్ చేశారు. శుక్రవారం గొండ్వానా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ ఆరుగుంటపల్లి ఆదివాసి రైతులతో సమావేశమై మాట్లాడుతూ,ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులపై రోజురోజుకి దాడులు పెరుగుతున్నాయని,అధికారులు ఈ దాడులు గమనించాలని అన్నారు.వాజేడు మండలం మొరుమూరు గ్రామానికి చెందిన ఆదివాసి మహిళ రైతు మడకం సుగుణ ఆరుగుంటపల్లి గ్రామంలో రెండు ఎకరాల తన సొంత పొలంలో వరి పంట సాగు చేస్తూ జీవనం సాగిస్తుంటే,ఆభూమి పై వెంకటాపురం గ్రామానికి చెందిన గిరిజనేతరులు నవంబర్ 2న, అక్రమంగా తన పొలంలో రాత్రి సమయంలో ట్రాక్టర్ సహాయంతో పంటని ధ్వంసం చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. మూడు నెలలు కష్టపడి పంట చేతికొచ్చే సమయంలో ఇలా వాహనాలతో పంట ధ్వంసం చేయడంపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులపై ఇలాంటి దాడులు మరొకటి జరగకుండా అధికారులు అడ్డుకోవాలని,ఎవరైతే గిరిజనేతరులు పంట ధ్వంసం చేశారో,వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పూనెం ప్రతాప్ డిమాండ్ చేశారు.పంట ధ్వంసం జరిగి నష్టపోయిన,ఆదివాసి మహిళ రైతుకి వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.న్యాయం చేయని పక్షములో ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ సమావేశంలో రైతులు మోహన్ రావు,అర్జున్,సోయం నాగేందర్, పూనెం విజయ్ తదితరులు పాల్గొన్నారు

జర్నలిస్టుల హక్కుల సాధనే టిడబ్ల్యూజేఎఫ్ లక్ష్యం..

సర్కారు వివక్ష పై సమరానికి సిద్ధం కావాలి.. -రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య..





కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):
రాష్ట్రంలో జర్నలిస్టుల హక్కుల సాధనే లక్ష్యంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ పని చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు.అన్ని జిల్లాల్లో టిడబ్ల్యూజేఎఫ్ సంఘాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కుత్బుల్లాపూర్ లోని సూరారంలో గల బాబు జగ్జీవన్ రామ్-అంబేద్కర్ భవన్ లో టీడబ్ల్యూజేఎఫ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నాల్గవ మహాసభ విజయవంతంగా జరిగింది. ఈ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మామిడి సోమయ్య మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం సంఘం నిరంతరం ఉద్యమిస్తుందని అన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ ఏ రాజకీయ పార్టీకి అనుబంధం కాదని,ఏ ఒక్క పత్రికకు అనుకూలం కాదని ఆయన స్పష్టం చేశారు. జర్నలిస్టుల కోసమే పుట్టిన టీడబ్ల్యూజేఎఫ్ సంఘం పాలకుల పక్షం ఉండదని జర్నలిస్టుల పక్షాన సమస్యలపై పోరాడుతుందని అన్నారు. జర్నలిస్టుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ, జర్నలిస్టుల ఇళ్ళస్థలాలు, అక్రెడిటేషన్, హెల్త్ కార్డులు తదితర సంక్షేమ పథకాల సాధనకు పోరాటం చేస్తామని,ఈ పోరాటాలకు జర్నలిస్టులు ఐక్యంగా సిద్ధం కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ,రాష్ట్రంలోని సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. గతంలో సంఘంలో కీలక పదవులు అనుభవించిన కొందరు వ్యక్తులు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం సంఘ ప్రతిష్ఠను దెబ్బతీశారని, ప్రస్తుతం టిడబ్ల్యూజేఎఫ్ ను మళ్లీ బలోపేతం చేసి జర్నలిస్టుల విశ్వాసాన్ని నిలబెట్టే దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమీది అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం టీడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అంగూరు గోవిందరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా శివ, ఉపాధ్యక్షులుగా డప్పు రామస్వామి, మంజులా రెడ్డి, దివాకర్,వెంకట నరసయ్య, ప్రధాన కార్యదర్శిగా బ్రహ్మచారి, కోశాధికారిగా కొండా సంజీవ కుమార్, సంయుక్త కార్యదర్శిగా శ్రీశైలం,ప్రచార కార్యదర్శిగా మధు,కార్యవర్గ సభ్యులుగా లక్ష్మి, సుస్మిత, సాయిరాజ్, ఆనంద్,కుమార్ గౌడ్,శ్యాం ముదిరాజ్, ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ ఇన్చార్జ్ గా ప్రవీణ్ రాజ్, రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా కోశాధికారిగా తేజోమూర్తి,జిల్లా కమిటీ ప్రచార కార్యదర్శిగా వీరేష్ ముదిరాజ్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ ప్రెసిడెంట్ గా దుర్గారావు,జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కోశాధికారిగా శ్యామల వెంకటేష్ తదితరులు నియమితులయ్యారు.ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ నూతన కమిటీని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు కుంచం శ్రీనివాస్, జగదీష్ గుప్తా, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి.రవికుమార్, మేడ్చల్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు కావాలి మోహన్, కూకట్పల్లి నియోజకవర్గం అధ్యక్షులు యాకయ్య, సీనియర్ జర్నలిస్టు శివ పార్వతి,స్వప్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీధర్మ శాస్త అన్నప్రసాద సేవా సమితి శ్రీ మణికంఠ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం



కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జీడిమెట్ల డివిజన్(కుత్బుల్లాపూర్ డివిజన్) కుత్బుల్లాపూర్ గ్రామం శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం లో శ్రీ మణికంఠ సేవా సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమం లో పాల్గొని తదుపరి..బీరప్ప నగర్ లో బీరప్ప ఆలయం లో శ్రీ ధర్మ శాస్త్ర అన్నప్రసాద సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమం లో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి పాల్గొన్నారు


అయ్యప్ప స్వామి 41 రోజుల మండల దీక్ష

భక్తి,నియమ నిష్ఠలు, ఆత్మశుద్ధికి ప్రతీక -మల్తుం కార్ శ్రీనివాస్ చౌదరి గురు స్వామి

ఎల్బీనగర్, (ప్రజావినికిడి): నవంబర్ 6,
అయ్యప్ప స్వామి మాల ధారణ అనేది కేవలం ఒక ఆచారం మాత్రమే కాదుఉ మనిషిలోని అహంకారాన్ని తొలగించి, మనసును పవిత్రం చేసి, క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని అలవర్చే ఒక గొప్ప ఆధ్యాత్మిక సాధన. అయ్యప్ప స్వామిపై అపారమైన భక్తి విశ్వాసాలతో మాల ధరించిన భక్తులు 41 రోజుల పాటు మండల దీక్షను ఆచరిస్తారు. ఈ దీక్షలో ప్రతి రోజు ఒక కొత్త అనుభూతిని, ప్రతి నియమం ఒక మంచి జీవన పాఠాన్ని నేర్పుతుంది.
మాల ధారణ చేసిన నాటి నుంచి భక్తుడు తనను తాను స్వామివారి సేవకుడిగా భావించాలి. గురుస్వామి లేదా ఆలయ పూజారి సమక్షంలో మాల ధరించి, స్వామివారి ఆశీస్సులతో దీక్షను ప్రారంభించాలి. దీక్షా కాలంలో నలుపు, నీలం లేదా కాషాయ రంగు వస్త్రాలు ధరించడం సంప్రదాయం. ప్రతిరోజూ తెల్లవారుజామున నిద్రలేచి స్నానం చేసి, శుభ్రమైన వస్త్రాలు ధరించి అయ్యప్ప స్వామికి దీపారాధన చేయాలి. ఉదయం, సాయంత్రం స్వామివారి నామస్మరణ, అష్టోత్తరం, భజనలు, శరణుఘోషలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించుకోవాలి.

ఆహార నియమాలు ఎంతో ముఖ్యం..
41 రోజుల దీక్షలో భక్తులు పూర్తిగా శాకాహారాన్ని మాత్రమే స్వీకరించాలి. మాంసాహారం, చేపలు,గుడ్లు, మద్యం, ధూమపానం, పొగాకు వంటి వాటికి పూర్తిగా దూరంగా ఉండాలి. చాలామంది ఉల్లిపాయలు, వెల్లుల్లి కూడా తీసుకోకుండా సాత్విక ఆహారాన్ని పాటిస్తారు. మితాహారం తీసుకుంటూ, శరీరానికి అవసరమైన పోషకాహారం అందించుకోవాలి.

మనసు, మాట, ప్రవర్తనలో పవిత్రత అవసరం
దీక్షలో ఉన్న భక్తుడు కోపం, అసూయ, అహంకారం, ద్వేషం వంటి చెడు లక్షణాలను విడిచిపెట్టాలి. అబద్ధాలు చెప్పడం, ఇతరులను దూషించడం, గొడవలు పడటం,



అసభ్యంగా మాట్లాడటం వంటి వాటికి దూరంగా ఉండాలి. బ్రహ్మచర్యాన్ని పాటిస్తూ మనసును స్వామివారిపై లగ్నం చేయాలి. ప్రతి ఒక్కరినీ గౌరవించాలి. కుల,మత, ధనిక,పేద అనే భేదాలు లేకుండా ప్రతి భక్తుడిలో అయ్యప్ప స్వామిని దర్శించుకోవాలి.

వ్యక్తిగత పరిశుభ్రత, క్రమశిక్షణకు ప్రాధాన్యత..
ప్రతిరోజూ శుభ్రంగా స్నానం చేయడం, శుభ్రమైన దీక్షా వస్త్రాలు ధరించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అలవాటు చేసుకోవాలి. సాధ్యమైనంత వరకు నేలపై నిద్రించడం, విలాసవంతమైన సౌకర్యాలకు దూరంగా ఉండటం వంటి నియమాలను చాలామంది భక్తులు పాటిస్తారు. చెప్పులు లేకుండా నడవడం కూడా సంప్రదాయంలో భాగంగా కొందరు ఆచరిస్తారు. అయితే ఆరోగ్యానికి, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి.

సేవాభావమే అయ్యప్ప దీక్షలో మరో గొప్ప లక్షణం..
దీక్షలో ఉన్న భక్తుడు తనకు చేతనైనంత వరకు పేదలకు సహాయం చేయాలి. ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయడం, అవసరమైన వారికి సహాయం చేయడం, పెద్దలను గౌరవించడం, చిన్నవారిని ప్రేమించడం వంటి మంచి పనులు చేయాలి. ఇతరుల పట్ల దయ,కరుణ, సహనం కలిగి ఉండాలి.

శబరిమల యాత్రకు ప్రత్యేక జాగ్రత్తలు..
41 రోజుల దీక్ష అనంతరం గురుస్వామి మార్గదర్శకత్వంలో ఇరుముడి కట్టుకుని శబరిమల యాత్రకు సిద్ధమవుతారు. యాత్రలో కొండ మార్గంలో నెమ్మదిగా నడవాలి. తగినంత నీరు తాగాలి.ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ముందుగానే వైద్యుల సలహా తీసుకోవాలి. అలసట,శ్వాస ఇబ్బంది,ఛాతీ నొప్పి వంటి సమస్యలు ఎదురైతే నిర్లక్ష్యం చేయకుండా వైద్య సహాయం పొందాలి. యాత్రలో క్రమశిక్షణ, సహనం, భక్తిశ్రద్ధలు ఎంతో అవసరం.

అయ్యప్ప దీక్ష ఇచ్చే గొప్ప సందేశం..
41 రోజుల మండల దీక్ష మనిషికి కేవలం ఆధ్యాత్మిక అనుభూతిని మాత్రమే కాకుండా మంచి జీవన విధానాన్ని కూడా నేర్పుతుంది. చెడు అలవాట్లను విడిచిపెట్టి, మంచి ఆలోచనలను అలవర్చుకుని, ఇతరుల పట్ల ప్రేమాభిమానాలతో జీవించడమే ఈ దీక్షలోని అసలైన పరమార్థం.
మాల ధరించిన ప్రతి భక్తుడు తనలోని అహంకారాన్ని విడిచిపెట్టి,ప్రతి ఒక్కరినీ స్వామిగా భావిస్తూ సమానత్వ భావనతో జీవించాలి. ఎందుకంటే అయ్యప్ప దీక్షలో ప్రతి భక్తుడూ స్వామేఉ ప్రతి శరణుఘోషలోనూ భక్తి భావమే!భక్తితో మాల ధరించి.. నియమ నిష్ఠలతో దీక్షను కొనసాగించి.. స్వామివారి దర్శనంతో జన్మ ధన్యం చేసుకోవడమే ప్రతి అయ్యప్ప భక్తుడి ఆకాంక్ష స్వామియే శరణం అయ్యప్ప

హెచ్ఏఎల్ రాఘవేంద్ర కాలనీలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం

కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆదేశాలతో 132 డివిజన్ జీడిమెట్ల పరిధిలో హెచ్ఏఎల్ రాఘవేంద్ర కాలని అలాగే కౌడాన్య అంపర్టు అపార్టుమెంట్ లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఒక్కరోజులోనే 80 మందిని ఓటర్ జాబితాలో చేర్చడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుంట సిద్ధిరాములు కొండ మురళి బచ్చ జ్ఞానేశ్వర్, పోగు సమ్మాన నేత,తోకల నగేష్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, మల్లేశం,రాజు సురేష్ ప్రభాకర్ రెడ్డి కుంటవేణు విజయ హరీష్ కిరణ్ పాల్గొన్నారు.

బిఆర్ఎస్ ఎల్పీ విప్,ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ చేతుల మీదుగా "మెడ్ ప్లస్" నూతన స్టార్ ప్రారంభం



కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి): 130-సుభాష్ నగర్ డివిజన్ సాయిబాబా నగర్ చౌరస్తాలో రంగారావు, సురేంద్ర రావు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "మెడ్ ప్లస్" నూతన స్టోర్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్,ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు వారాల వినోద్, డాక్టర్ హుస్సేన్, యూసుఫ్, ప్రభాకర్,గుబ్బల లక్ష్మీనారాయణ, రాజ్ కుమార్, కోల శ్రీకాంత్ ముదిరాజ్, సత్యనారాయణ గౌడ్,అంజి ముదిరాజ్, కొండకల్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

బల్మూరి వెంకట్ పై ఆరోపణలు చేయడం దుర్మార్గం

కనకాల శివాజీ కురుమ



అంబర్ పేట్.(ప్రజావినికిడి):
ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ దంపతుల వైవాహిక జీవితానికి సంబంధించి నిరాధార ఆరోపణలు చేస్తూ, సమాజంలో ఆయన వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా వ్యవహరించిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు దూదిమెట్ల బాలరాజు యాదవ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామని హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కనకాల శివాజీ కురుమ అన్నారు.రాజకీయాల్లో విమర్శలకు హద్దులు ఉండాలని, వ్యక్తిగత జీవితాలపై ఆధారాలు లేని ఆరోపణలు చేయడం ఎంతమాత్రం సమర్థనీయం కాదని ఆయన పేర్కొన్నారు. కేవలం తమ పార్టీ నాయకుల మెప్పు పొందడం కోసం అసత్య ప్రచారాలకు పాల్పడుతూ, ఇతరుల గౌరవ మర్యాదలకు భంగం కలిగించే ప్రయత్నాలను సహించేది లేదని స్పష్టం చేశారు.ప్రజా జీవితంలో ఉన్న నాయకులపై విమర్శలు చేయాలంటే వాస్తవాలు, ఆధారాలతో మాట్లాడాలని, వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసేలా వ్యవహరిస్తే చట్టపరమైన మార్గాల్లో ఎదుర్కొంటామని కనకాల శివాజీ కురుమ హెచ్చరించారు.

ఉద్యమకారుడికి ఆర్థిక సాయం అందించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు

ఉద్యమకారులకు ఆర్థిక సాయంతో పాటు సముచిత గౌరవం, గుర్తింపు కల్పించాలి

పి.వెంకట్ రాంరెడ్డి



షాద్ నగర్,(ప్రజావినికిడి):
తెలంగాణ ఉద్యమకారుడు లక్ష్మణ్ గౌడ్‌కు ప్రభుత్వం తరఫున రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించినందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, తెలంగాణ ఉద్యమకారుల కమిటీ చైర్మన్ కేశవరావుకు, కమిటీ సభ్యులందరికీ తెలంగాణ ఉద్యమకారుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, ఫరూఖ్‌నగర్ మండల మాజీ జడ్పీటీసీ పి. వెంకట్ రాంరెడ్డి తెలిపారు.

కొత్త పెన్షన్లు ఎప్పుడు మంజూరు చేస్తారు


ఎన్ పీఆర్ డి,రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న భుజంగ రెడ్డి



షాద్ నగర్,(ప్రజావినికిడి): రాష్ట్రంలో కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులు నెలల తరబడి ఎదురుచూస్తున్నా ప్రభుత్వం మంజూరు చేయకపోవడం దారుణమని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పీఆర్డి) రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న భుజంగారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.గత మూడేళ్లుగా మూడు విడతల్లో దరఖాస్తులు స్వీకరించి,జూన్ 2,ఆగస్టు15, దసరా పండుగ సందర్భంగా కొత్త పెన్షన్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా 5,98,193 మంది దరఖాస్తు చేసుకోగా,వారిలో 1,48,882 మంది దివ్యాంగులు ఉన్నారని తెలిపారు. రీ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయినా పెన్షన్లు ఎందుకు మంజూరు చేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అర్హులైన ఒంటరి మహిళలు, దివ్యాంగులు, ఇతర లబ్ధిదారులకు వెంటనే కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నవంబర్ 13న జిల్లా కలెక్టరేట్‌ల ఎదుట నిరాహార దీక్షలు,నవంబర్ 27న సెర్ప్ కార్యాలయం ముట్టడి చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతి జాతీయ వేదిక సంఘం నాయకులు చెన్నయ్య, నెహ్రూ,తదితరులు పాల్గొన్నారు.

దీపావళి క్రాకర్స్ యజమానుల వద్ద ఫైర్ ఆఫీసర్స్ వసూళ్ల పర్వం

ఎల్బీనగర్ ఫైర్ స్టేషన్ లో ఆకస్మిక తనిఖీలు చేసి నగదు స్వాధీనం చేసుకున్న ఏసీబీ అధికారులు



ఉప్పల్.(ప్రజావినికిడి):
దీపావళి పండుగ సందర్భంగా క్రాకర్స్ షాప్ యజమానుల వద్ద డబ్బులు డిమాండ్ చేస్తున్నారన్న ఆరోపణల నేపథ్యంలో ఉప్పల్ భగాయత్ లోని ఎల్బీనగర్ ఫైర్ స్టేషన్ లో ఏసీబీ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేశారు. హైదరాబాద్ ఉప్పల్ భగాయత్ లో ఉన్న ఎల్బీనగర్ ఫైర్ స్టేషన్ లో ఏసీబీ రంగారెడ్డి రేంజ్ డి.ఎస్.పి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి ఆనంద్ మాట్లాడుతూ, ఎల్బీనగర్ ఫైర్ స్టేషన్ పరిధిలో దీపావళి సందర్భంగా క్రాకర్స్ షాప్ అనుమతుల కోసం ఫైర్ ఆఫీస్ కు వచ్చే షాప్ యజమానుల నుండి డబ్బులు వసూలు చేసినట్లు తమకు ఫిర్యాదులు అందాయని అన్నారు. ఇందులో భాగంగా ఫైర్ స్టేషన్ పై ఆకస్మికంగా తనిఖీలు చేయగా అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ శీనయ్య,స్టేషన్ ఫైర్ ఆఫీసర్ శ్రీధర్ లతో పాటు ఫైర్ ఫైటర్స్ వద్ద 30,000 నగదు లభించిందని అన్నారు.కాగా ఈ నాలుగైదు రోజుల్లో ఫైర్ స్టేషన్ సిబ్బంది తొంభై మంది తో ఆన్లైన్ మనీ ట్రాన్సక్షన్స్ చేసినట్లు గుర్తించామనీ, వీటన్నిటిని కలిపి నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందజేస్తామని డిఎస్పి ఆనంద్ కుమార్ తెలిపారు.

రెవిన్యూ డివిజన్ పరిధిలో భూదాన్,గైరాన్,సీలింగ్ భూములపై విచారణ చేపట్టాలి

విట్యాల గ్రామంలో మైనింగ్ పేరుతో నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వకాలు..

ప్రభుత్వ భూములను గుర్తించి కాపాడాలని రెవిన్యూ అధికారులకు లేక ద్వారా విజ్ఞప్తి.

టిడిపి పాలిట్ బ్యూరో సభ్యులు మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు..



షాద్‌నగర్.(ప్రజావినికిడి): షాద్‌నగర్ రెవెన్యూ డివిజన్ పరిధిలో భూదాన్,గైరాన్,సీలింగ్ భూముల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారుతోంది.
ప్రభుత్వ భూముల పరిరక్షణకు సంబంధించిన నిబంధనలు ఉన్నప్పటికీ,క్షేత్రస్థాయిలో వాటి అమలు ఎలా ఉందనే అంశంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు,షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు అన్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,
షాద్ నగర్ ఆర్డీఒ,ఫరూఖ్‌నగర్ తాసిల్దార్ లకు లేఖ,ఫరూఖ్‌నగర్ మండలం సోలిపూర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 154లో మొత్తం 9 ఎకరాల 33 గుంటల భూమి ఉన్నట్లు సమాచారం.గతంలో ఈ భూమిని మహమ్మద్ ఇబ్రహీంకు ఇచ్చినట్లు రికార్డుల్లో నమోదై ఉండగా,ప్రస్తుతం రెవెన్యూ రికార్డుల్లో అదే భూమి భూదాన్ ఉద్యమ భూమిగా పేర్కొనబడినట్లు తెలుస్తోంది.

భూదాన్ ఉద్యమ భూములను పరిరక్షించాలి.

భూదాన ఉద్యమ నిబంధనల ప్రకారం మెట్ట భూమి అయితే ఐదు(5) ఎకరాలు,తరి భూమి అయితే మూడు(3) ఎకరాల వరకు భూమిలేని నిరుపేదలకు పంపిణీ చేయాల్సి ఉంటుందన్నారు.అయితే సోలిపూర్ గ్రామ రెవిన్యూలో సర్వే నంబర్ 154లోని 9 ఎకరాల 33 గుంటల భూమి కేటాయింపులు,ప్రస్తుత హక్కులు,రెవెన్యూ రికార్డులపై సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఉంది.
షాద్‌నగర్ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఎన్ని భూదాన్ భూములు,గైరాన్ భూములు,సీలింగ్ భూములు ఉన్నాయో అధికారులు గుర్తించాలి. వాటికి హద్దులు నిర్ణయించి, భవిష్యత్తులో అక్రమ ఆక్రమణలకు తావులేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరుతున్నారు.

మండలంలోని విట్యాల గ్రామంలో మైనింగ్ తవ్వకాలపై విచారణ చేపట్టాలి.

మరోవైపు మైనింగ్ అనుమతుల పేరుతో నిబంధనలకు విరుద్ధంగా మట్టిని తవ్వుతున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.ఫరూఖ్‌నగర్ మండలంలోని విట్యాల గ్రామంలో సర్వే నంబర్ 212లో మైనింగ్ అనుమతులు ఏ ప్రాతిపదికన ఇచ్చారు? అనుమతుల పరిధిలోనే తవ్వకాలు జరుగుతున్నాయా? మైనింగ్ నిబంధనలను పాటిస్తున్నారా? అనే అంశాలపై సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలన చేసి నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు చేపడితే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు.

బీసీల అభివృద్ధికి కేసీఆర్ చేసిన కృషిని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తోంది

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్





షాద్ నగర్,(ప్రజావినికిడి):
హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మీడియా సమావేశంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ,
బీసీల అభ్యున్నతి కోసం గతంలో ఏ నాయకుడు ఆలోచించని విధంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హైదరాబాద్‌లో విలువైన స్థలాలను కేటాయించి,బీసీ కుల సంఘాల కోసం ప్రత్యేక భవనాలను నిర్మించారని అన్నారు.బీసీ వర్గాల ఐక్యత, అభివృద్ధి,ఆత్మగౌరవం కోసం కేసీఆర్ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు.కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీల పేరుతో కులాల మధ్య అనైక్యతను సృష్టించే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు.బీసీల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంత ఆలోచనతో ఒక్క మంచి పనైనా చేశారా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో ఒక్క రెడ్డి హాస్టల్ ఏర్పాటు చేయడం వల్ల ఎంతోమంది విద్యార్థులకు ప్రయోజనం కలుగుతోందని, అదేవిధంగా బీసీ కుల సంఘాలు తమకు కేటాయించిన భవనాలను స్వయంగా నిర్వహించుకుంటూ తమ వర్గాల ప్రజలకు సేవ చేసుకోవడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎందుకు ఇష్టం లేదని ప్రశ్నించారు.బీసీల హక్కులు, ఆత్మగౌరవం, అభివృద్ధికి విఘాతం కలిగించే విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడనాడాలని డిమాండ్ చేశారు.జీవో నంబర్ 14ను తక్షణమే రద్దు చేయాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీకి రాజకీయ పతనం తప్పదని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ హెచ్చరించారు.

మీనాక్షి ఎంటర్‌ప్రైజెస్ ప్లాస్టిక్ కంపెనీపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి





షాద్ నగర్,(ప్రజావినికిడి): నియోజకవర్గంలోని కొత్తూరు మండలంలోని మల్లాపూర్ తాండ గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్18లో రాంరెడ్డి అనే వ్యక్తి మీనాక్షి ఎంటర్‌ప్రైజెస్ పేరుతో ప్లాస్టిక్ కంపెనీనిస్థాపించారు.కేవలం ప్లాస్టిక్ కటింగ్ మాత్రమే చేస్తామని చెప్పి కంపెనీ ప్రారంభించినప్పటికీ, ప్రస్తుతం వివిధ ప్రాంతాల నుంచి దుర్వాసన వెదజల్లే చెత్తాచెదారం,ఇతర వ్యర్థాలను తీసుకొచ్చినిల్వ చేస్తుండటంతో మల్లాపూర్ తాండతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ కంపెనీ కారణంగా గ్రామంలో తీవ్రమైన దుర్వాసన వ్యాపిస్తూ ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతోంది.
చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్య సమస్యలు,జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా కంపెనీ నుంచి వెలువడుతున్న మురుగునీరు కాలువల ద్వారా రామయ్య చెరువులో కలుస్తుండటంతో చెరువు నీరు,భూగర్భ జలాలు కలుషితమయ్యే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
కావున మండల స్థాయి అధికారులు, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఈ కంపెనీపై సమగ్ర విచారణ జరిపి,ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే కార్యకలాపాలను నిలిపివేసి,కంపెనీని రద్దు చేసి మరో ప్రాంతానికి తరలించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

జాతీయ స్థాయి పోటీలకు షాద్‌నగర్ యువ అథ్లెట్ అఫ్రఫ్ అర్హత

15 ఏళ్లకే అథ్లెటిక్స్‌లో సత్తా..

110 మీటర్ల హర్డిల్స్‌లో స్వర్ణం

400 మీటర్ల హర్డిల్స్‌లో రజతం







షాద్ నగర్.(ప్రజావినికిడి):
చిన్న వయస్సులోనే అథ్లెటిక్స్‌లో అసాధారణ ప్రతిభ కనబరుస్తూ షాద్‌నగర్‌కు గర్వకారణంగా నిలుస్తున్నాడు పదో తరగతి విద్యార్థి షేక్ మొహమ్మద్ అఫ్రఫ్. కేవలం 15 ఏళ్ల వయస్సులోనే హర్డిల్స్ విభాగంలో వరుస విజయాలు సాధిస్తూ జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించాడు.అండర్-16 విభాగంలో ఎన్ఐడీజేఏఎం, అండర్-17 విభాగంలో ఎస్‌జీఎఫ్ఐ పోటీల్లో పాల్గొంటున్న అఫ్రఫ్ తన ప్రతిభతో ఆకట్టుకుంటున్నాడు. ఇటీవల ఈ నెల 4, 5 తేదీల్లో ఖమ్మం జిల్లాలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ఐ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో అద్భుత ప్రదర్శన కనబరిచాడు. 110 మీటర్ల హర్డిల్స్‌లో బంగారు పతకం, 400 మీటర్ల హర్డిల్స్‌లో రజత పతకం సాధించి సత్తా చాటాడు. అంతకుముందు షాద్‌నగర్‌లో ప్రారంభమైన పోటీల ప్రయాణంలో జిల్లా స్థాయిని దాటి రాష్ట్ర స్థాయికి చేరుకున్నాడు.అదేవిధంగా రంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన ఎన్ఐడీజేఏఎం జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచి తదుపరి స్థాయికి ఎంపికయ్యాడు. ఆ పోటీల్లోనూ బంగారు పతకం సాధించి తన ప్రతిభను మరోసారి నిరూపించుకున్నాడు.
జాతీయ స్థాయి పతక విజేత,కోచ్ పందు శంకర్ మార్గదర్శకత్వంలో అఫ్రఫ్ శిక్షణ పొందుతున్నాడు. కోచ్ అందిస్తున్న నిరంతర శిక్షణ, ప్రోత్సాహం తన విజయాలకు ఎంతో దోహదపడుతున్నాయని అఫ్రఫ్ పేర్కొంటూ కోచ్‌తో పాటు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపాడు.
నవంబర్‌లో మధ్యప్రదేశ్‌లో నిర్వహించనున్న ఎస్‌జీఎఫ్ఐ, ఎన్ఐడీజేఏఎం జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరఫున అఫ్రఫ్ ప్రాతినిధ్యం వహించనున్నాడు. కేవలం 15 ఏళ్లకే జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించడం పట్ల కుటుంబ సభ్యులు,కోచ్, స్థానిక క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ స్థాయిలోనూ పతకాలు సాధించి షాద్‌నగర్‌కు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నారు..

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయకపోతే ఉద్యమం ఉధృతం

షాద్‌నగర్ బిఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ ఎంపీపీ వై రవీందర్ యాదవ్ హెచ్చరిక

60 గ్రామాల ప్రజల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడొద్దు..

రోజుకు సుమారు 4 వేల మెట్రిక్ టన్నుల చెత్తను పచ్చని పల్లెలపై పోసేందుకు ప్రణాళిక

క్యాన్సర్ కంటే ప్రమాదకరమైన ప్రాజెక్టును మాపై రుద్దొద్దు

తక్షణమే జీవో 641ను రద్దు చేయాలి..

పార్టీలకతీతంగా ఐక్య పోరాటానికి జేఏసీ పిలుపు

తక్షణమే జీవో 641ను రద్దు చేసి ప్రజల ఆందోళనకు ముగింపు పలకాలని డిమాండ్

ఉద్యమానికి బిఆర్ఎస్ అధినేత కేటీఆర్ మద్దతు



షాద్ నగర్,(ప్రజావినికిడి):

సిద్ధాపూర్ వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేయాలని భావిస్తున్న డంపింగ్ యార్డ్‌ను తక్షణమే రద్దు చేయాలని, లేనిపక్షంలో ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని షాద్‌నగర్ బిఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ కేశంపేట మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్ హెచ్చరించారు. ఈ ప్రాజెక్టు అమలైతే చుట్టుపక్కల సుమారు 50 నుంచి 60 గ్రామాల ప్రజల ఆరోగ్యం, వ్యవసాయం, పర్యావరణం తీవ్ర ప్రమాదంలో పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు.డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా కొత్తపేట, కోనాయపల్లి తదితర గ్రామాల ప్రజలు, నాయకులతో కలిసి నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌లోని జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ కారణంగా అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తు చేస్తూ,అదే పరిస్థితిని సిద్ధాపూర్ పరిసర గ్రామాలకు తీసుకురావద్దని ప్రభుత్వాన్ని కోరారు.రోజుకు సుమారు 4 వేల మెట్రిక్ టన్నుల చెత్తను నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించడం ఆందోళనకరమన్నారు.పచ్చని పంట పొలాలు, నివాస ప్రాంతాలు, దర్గా వంటి పవిత్ర స్థలాలకు సమీపంలో రూ.800 కోట్లకు పైగా వ్యయంతో ఈ ప్రాజెక్టును ఏర్పాటు చేయాలనుకోవడం సరికాదన్నారు. దీనివల్ల భూగర్భ జలాలు,గాలి కలుషితమై ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని, వ్యవసాయం దెబ్బతినడంతో పాటు భూముల విలువలు కూడా పడిపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాటం ఏ ఒక్క రాజకీయ పార్టీకి సంబంధించినది కాదని,ఇది ప్రాంత ప్రజల జీవన్మరణ సమస్య అని రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు. ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీతో పాటు వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు పార్టీలకతీతంగా జేఏసీ ఆధ్వర్యంలో ఐక్యంగా పోరాడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రజల ఆందోళనను పట్టించుకోకుండా ముందుకెళ్తే రాబోయే రోజుల్లో హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిని, షాద్‌నగర్ చౌరస్తాలను దిగ్బంధించడంతో పాటు సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం తక్షణమే జీవో 641ను రద్దు చేసి ప్రజల ఆందోళనకు ముగింపు పలకాలని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలో ప్రజలు విస్తృతంగా చర్చించి ఉద్యమంలో భాగస్వాములు కావాలని, ప్రజల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో మీడియా సహకరించాలని కోరారు. ఉద్యమానికి బిఆర్ఎస్ అధినేత కేటీఆర్ మద్దతు సంపూర్ణంగా ఉందని అవసరమైన సమయంలో ఆయన రంగ ప్రవేశం ఉంటుందని అన్నారు. ప్రభుత్వం ఈ పోరాటాలకు తలొగ్గక పోతే ప్రత్యక్ష కార్యాచరణ కోసం మరో విధంగా రంగంలోకి దిగుతామని అప్పుడు ఉద్యమాన్ని ఎవరు ఆపలేరు అని హెచ్చరించారు.

మీడియా సహకారం మరువలేనిది

ప్రపంచంలో ఏ ఉద్యమం జరిగినా అది ప్రజలకు తెలియాలంటే మీడియా ముఖ్య భూమిక పోషిస్తుందని వై రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు. సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో మీడియా ధనవంతు పాత్ర పోషించి సహకరించడం సంఘీభావం తెలపడం ఎంతో గొప్ప విషయం అని దీనిని తాను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని రవీందర్ యాదవ్ అన్నారు. మీడియా ప్రతిపక్ష పాత్ర పోషిస్తుందని న్యాయ సమ్మతమైన డిమాండ్ను మీడియా కూడా సహకరించడం అభినందనీయం అన్నారు.ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు జర్నలిస్టు ఏపీ భవాని వేణుగోపాల్ శరత్ కుమార్ రంగనాథ్ రాఘవేందర్ గౌడ్,హరి జీవన్, సాయినాథ్ రెడ్డి మధుసూదన్ గౌడ్, శ్రీనివాస్, ఆంజనేయులు, నిరంజన్ తదితరులు హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, జేఏసీ నాయకులు, రైతులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సిద్ధాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ (ఎస్డివిపి జేఏసీ) చైర్మన్ రాంబల్ నాయక్,కన్వీనర్ పినపాక ప్రభాకర్, కో-చైర్మన్లు ఏమ్మే సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, వడ్డే బాలయ్య, కో-కన్వీనర్ గని మహేష్,గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, కార్యదర్శి శ్రీధరాచారి, నరేందర్ రెడ్డి, సంఘం సర్పంచ్ వేణుగోపాల్, మాజీ సర్పంచ్ మురికదార్ రెడ్డి, కొత్తపేట మాజీ సర్పంచ్ నవీన్, మాజీ ఎంపీటీసీ మల్లేష్, బైకాన్‌పల్లి మాజీ సర్పంచ్ యాదగిరి, వెంకటయ్య, కొనాయపల్లి కక్షనయ్య, కొత్తూరు దేవేందర్ యాదవ్, రవీందర్,కోస్గి శ్రీను,మెండే కృష్ణ,నక్కల వెంకటేష్ గౌడ్, భాస్కర్,రవి, బాబు రాజ్ తదితరులు పాల్గొన్నారు.







సిద్ధాపూర్ దీక్షకు మీడియా తరపున ప్రసంగిస్తున్న జర్నలిస్టు కేపీ

కొండారెడ్డి సుమన్ కుమారుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన ఎమ్మెల్యే శంకర్

వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు..

హాజరైన షాద్ నగర్ జర్నలిస్టులు కెపి, భవాని వేణుగోపాల్, రాఘవేందర్ గౌడ్ తదితరులు

కొత్తూరు,(ప్రజావినికిడి):

కొత్తూరు మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కొండారెడ్డి సుమన్ కుమారుడి జన్మదిన వేడుకలు ఝాన్సీమియా గూడలోని ఓ మినీ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ హాజరై చిన్నారిని ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మామిడి శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు మంచనపల్లి శివశంకర్ గౌడ్, పిన్నింటి మధుసూదన్ రెడ్డిసుదర్శన్ గౌడ్ తదితరులు హాజరై చిన్నారికి ఆశీస్సులు అందజేశారు.ఈ వేడుకల్లో జర్నలిస్టుల సందడి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సీనియర్ జర్నలిస్టు“ కేపీ“తో పాటు భవాని వేణుగోపాల్, రాఘవేంద్ర గౌడ్, హరి జీవన్, మధుసూదన్ గౌడ్,శ్రీనివాస్, సాయినాథ్ రెడ్డి తదితర జర్నలిస్టులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.అలాగే మాజీ సర్పంచ్ రాజు, కాంగ్రెస్ నాయకులు ఇందూరి శ్రీనివాస్, కర్రోల సురేందర్, రాములు గౌడ్, యువ నాయకుడు నవీన్ చారి, గోవిందు నాయక్, బోకుల రాజు తదితరులు పాల్గొని వేడుకల్లో సందడి చేశారు. పలువురు రాజకీయ, సామాజిక ప్రముఖులు, జర్నలిస్టులు ఒకే వేదికపై కలవడంతో జన్మదిన వేడుకలు సందడిగా సాగాయి..







ప్రభాత్ నగర్ పార్కులో గేటు నిర్మాణానికి అనుమతించేది లేదు..

పార్కు స్థలాన్ని కాపాడాలని జోనల్ కమిషనర్‌కు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వినతి..

ఎల్బీనగర్,(ప్రజావినికిడి):

కాలనీవాసుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని పార్కు స్థలానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచన.ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని చైతన్యపురి డివిజన్ ప్రభాత్ నగర్ కాలనీ పార్కులో గేటు నిర్మాణం చేపడుతున్నారనే కాలనీవాసుల ఫిర్యాదు మేరకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి స్పందించారు.నిన్న మార్నింగ్ వాక్‌లో భాగంగా ప్రభాత్ నగర్ కాలనీ పార్కును సందర్శించిన ఎమ్మెల్యే అక్కడి పరిస్థితులను పరిశీలించి కాలనీవాసుల అభ్యంతరాలను తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం రోజు ప్రభాత్ నగర్ కాలనీవాసులతో కలిసి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ వికాస్ మహతో వారి కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభాత్ నగర్ కాలనీ లేఅవుట్‌లో భాగంగా ఈ స్థలాన్ని ఓపెన్ స్పేస్‌గా కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా ఈ పార్కులో చిన్నారులు,పెద్దలు, మహిళలు ఉదయం, సాయంత్రం



వాకింగ్‌తో పాటు యోగా చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారని పేర్కొన్నారు.అలాంటి పార్కులోకి హాస్పిటల్ నుంచి ప్రవేశించేందుకు గేటు ఏర్పాటు చేయడం వల్ల పార్కు వినియోగానికి కాలనీవాసుల ప్రశాంతతకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉందని తెలిపారు.హాస్పిటల్‌కు గేటు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంటే పార్కు స్థలానికి ఎలాంటి ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గంలో గేటు ఏర్పాటు చేయాలని సూచించారు.గతంలో టీమ్స్ హాస్పిటల్ శంకుస్థాపన కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 26 అంతస్తుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు.అప్పట్లోనే హాస్పిటల్ ప్రాంగణంలో పార్కు,రిజర్వాయర్,సబ్‌స్టేషన్,పోలీస్ స్టేషన్ వంటి మౌలిక సదుపాయాల నిర్మాణాల కోసం జీవో తీసుకురావడం జరిగిందని తెలిపారు.అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తూ 26 అంతస్తులకు బదులుగా కేవలం 13 అంతస్తులకే నిర్మాణాలు చేపట్టిందని విమర్శించారు.ప్రభాత్ నగర్ పార్కు కాలనీవాసుల కోసం కేటాయించిన ఓపెన్ స్పేస్ అని,దాని స్వరూపాన్ని మార్చే విధంగా ఎలాంటి నిర్మాణాలు లేదా గేట్ల ఏర్పాటు చేపట్టడానికి వీల్లేదని స్పష్టం చేశారు.పార్కు స్థలాన్ని కాపాడుకోవడానికి కాలనీవాసులతో కలిసి పోరాడుతామని ఎట్టి పరిస్థితుల్లోనూ పార్కు స్థలానికి నష్టం కలగనివ్వబోమని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి,తోట మహేష్ యాదవ్,చంద్రశేఖర్ రెడ్డి,త్రివేది,పవన్,జయశ్రీ,గట్టు శీను,రమణారెడ్డి,కాలనీ అధ్యక్షులు బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దీపావళికి స్వదేశీ వస్తువులనే కొనుగోలు చేయాలి

ఓకల్ ఫర్ లోకల్‌కు ప్రజలు మద్దతివ్వాలి

బీజేవైఎం మండల అధ్యక్షుడు అంకుష్ ముదిరాజ్ పిలుపు




హయత్ నగర్,(ప్రజావినికిడి): దీపావళి పండుగ సందర్భంగా ప్రజలందరూ స్వదేశీ వస్తువులను కొనుగోలు చేసి దేశీయ ఉత్పత్తులకు ప్రోత్సాహం అందించాలని అబ్దుల్లాపూర్మెట్ మండల భారతీయ జనతా యువమోర్చా అధ్యక్షుడు అంకుష్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. శుక్రవారం అబ్దుల్లాపూర్మెట్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశంలో తయారవుతున్న వస్తువులను మాత్రమే వినియోగించడం ద్వారా స్థానిక చేతివృత్తుల వారికి, చిన్నతరహా వ్యాపారులకు ఆర్థికంగా అండగా నిలిచిన వారమవుతామని తెలిపారు.ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ‘ఓకల్ ఫర్ లోకల్‘ నినాదాన్ని ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. విదేశీ ఉత్పత్తులకు బదులుగా స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయడం ద్వారా దేశీయ పరిశ్రమలకు ప్రోత్సాహం లభించడంతో పాటు సంప్రదాయ కులవృత్తులు, చేతివృత్తులపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.ముఖ్యంగా యువత, మహిళలు స్వదేశీ ఉత్పత్తుల వినియోగంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని,ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై ‘ఓకల్ ఫర్ లోకల్‘ నినాదాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. స్థానికంగా తయారయ్యే వస్తువులకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా దేశ ఆర్థికాభివృద్ధికి ప్రతి పౌరుడు తన వంతు సహకారం అందించినట్లవుతుందని అన్నారు.అలాగే ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన కింద సంప్రదాయ వృత్తుల వారికి అందుబాటులో ఉన్న వివిధ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దేశీయ ఉత్పత్తుల వినియోగం ద్వారా స్వయం ఉపాధి రంగానికి మరింత బలం చేకూరుతుందని తెలిపారు.ఈ సమావేశంలో బీజేపీ అబ్దుల్లాపూర్మెట్ మండల అధ్యక్షుడు కొండల్ రెడ్డి, జిల్లా సభ్యులు శ్రవణ్ కుమార్, మేడిపల్లి వెంకటేష్,బొడిగ రమాదేవి, ఎలమొని రామకృష్ణ, వంశీకృష్ణ, రాజశ్రీ,బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవలు అభినందనీయం..

డాక్టర్ సామ రవీందర్ రెడ్డిని ప్రశంసించిన పోలీస్ కమిషనర్ సజ్జనార్

డ్రగ్స్ నిర్మూలన, కార్మికుల సంక్షేమం, ప్రభుత్వ కళాశాలల అభివృద్ధికి చేస్తున్న కృషికి ప్రశంసలు

షాద్ నగర్,(ప్రజావినికిడి):



సమాజ అభ్యున్నతి కోసం విద్యారంగంతో పాటు వివిధ సామాజిక రంగాల్లో నిరంతరం కృషి చేస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాజేంద్రనగర్ ఆర్థికశాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సామ రవీందర్ రెడ్డి సేవలను హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ అభినందించారు. శుక్రవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో డాక్టర్ రవీందర్ రెడ్డిని సజ్జనార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవీందర్ రెడ్డి ఇప్పటివరకు చేపట్టిన సామాజిక,సేవా, ప్రజా చైతన్య కార్యక్రమాల వివరాలను కమిషనర్‌కు వివరించారు. కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం చేస్తున్న కృషి, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలు, నిర్వహిస్తున్న డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు, సామాజిక సమస్యలపై రచించిన వ్యాసాలు,ఆర్థిక అంశాలపై చేసిన పరిశోధనలు తదితర అంశాలను వివరించారు. ఏడు అంశాలకు సంబంధించిన పత్రాలను కూడా అందజేశారు.

ధర తక్కువ మన్నిక ఎక్కువ -కేకే క్రాకర్స్ ఆఫర్లు



ఎల్బీనగర్,(ప్రజావినికిడి):ధర తక్కువ సౌండ్ ఎక్కువ నినాదంతో సరికొత్త బాణసంచాలతో దీపావళి బాణసంచాలను కేకే క్రాకర్స్ ప్రత్యేక ఆఫర్లను తీసుకువచ్చారు.దీపావళి పండుగను పురస్కరించుకుని కేకే క్రాకర్స్ ఆధ్వర్యంలో బాణసంచా విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. హయత్ నగర్ లోని కుంట్లూరు రోడ్ లో గల హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు పక్కన ప్రత్యేక విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పండుగకు అవసరమైన వివిధ రకాల బాణసంచాను ఒకే చోట అందుబాటులో ఉంచారు.అందుబాటు ధరల్లో బాణాసంచా లభించడం జరుగుతుందని నిర్వాహకులు లింగేశ్వర్ గౌడ్ అన్నారు.దీపావళి పండుగ సందర్భంగా సామాన్య ప్రజలకు సైతం అందుబాటు ధరల్లో బాణసంచా అందించాలనే ఉద్దేశంతో హోల్‌సేల్,రిటైల్ ధరలకే విక్రయాలు చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మార్కెట్ ధరలతో పోలిస్తే తక్కువ ధరలకు విక్రయాలు చేపడుతూ వినియోగదారులకు ప్రత్యేక ఆఫర్లు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.దీపావళి పండుగకు కుటుంబ సభ్యులు,పిల్లల కోసం బాణసంచా కొనుగోలు చేసే వారు తమ విక్రయ కేంద్రాన్ని సందర్శించి అందుబాటు ధరల్లో టపాసులు కొనుగోలు చేయాలని నిర్వాహకులు కోరారు. బాణసంచా కొనుగోలు సమయంలో భద్రతా నిబంధనలు పాటించాలని, పెద్దల పర్యవేక్షణలోనే పిల్లలు టపాసులు కాల్చాలని సూచించారు.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

ధన్వంతరి ఆశీస్సులతో
సంప్రదాయ వైద్యానికి పునర్వైభవం..

లక్ష్మణ స్వామి ఆధ్వర్యంలో ఔషధ విజ్ఞాన కేంద్రం ఆవిర్భావం..

సంప్రదాయ వైద్య విజ్ఞానానికి శాశ్వత వేదిక.. ఔషధ మొక్కల పరిరక్షణకు మహా సంకల్పం..

భావితరాలకు ఆయుర్వేద జ్ఞాన వారసత్వాన్ని అందించేందుకు వినూత్న ప్రయత్నం..



హైదరాబాద్, (ప్రజావినికిడి):

ఒక మొక్కలో ఔషధాన్ని చూడటం విజ్ఞానం..ఆ మొక్కను కాపాడటంలో ప్రకృతి పట్ల బాధ్యతను చూడటం సంస్కారం.. తరతరాలుగా వచ్చిన వైద్య విజ్ఞానాన్ని భావితరాలకు అందించాలనే తపన కలిగి ఉండటం ఒక మహత్తర ఆశయం.ఈ మూడు లక్ష్యాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చే సంకల్పంతో సింహాచలం లక్ష్మణ స్వామి చేపట్టిన ప్రయత్నం ధన్వంతరి జయంతి పర్వదినాన ఒక కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది.

ఆయుర్వేద పరంపర మూలిక వైద్య మహా సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ నారపల్లిలోని కేంద్ర కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఔషధ మొక్కల విజ్ఞాన శిక్షణ కేంద్రాన్ని భగవాన్ శ్రీ ధన్వంతరి జయంతి సందర్భంగా ప్రారంభించారు. ధన్వంతరి ప్రార్థన, పూజా కార్యక్రమాలతో ప్రారంభమైన ఈ వేడుక సంప్రదాయ వైద్య విజ్ఞానం, ఆయుర్వేద జీవన విధానం, ఔషధ మొక్కల ప్రాధాన్యత, జీవవైవిధ్య పరిరక్షణ వంటి అంశాలపై అర్థవంతమైన చర్చలకు వేదికగా నిలిచింది.

ఒక ఆలోచన.. ఒక సంకల్పం..
భావితరాల కోసం ఒక విజ్ఞాన వేదిక..

సంప్రదాయ వైద్య రంగంలో ఎన్నో సంవత్సరాలుగా అనుభవాన్ని సంపాదించిన వైద్యులు ఉన్నారు. ప్రకృతిలోని ఔషధ మొక్కలపై అపారమైన పరిజ్ఞానం కలిగిన గ్రామీణ వైద్యులు ఉన్నారు. అయితే వారిలో చాలామంది అనుభవాలు, పరిజ్ఞానం ఇప్పటికీ విస్తృతంగా నమోదు కాలేదు. వాటిని సేకరించి, పరిశీలించి, భావితరాలకు అందించడానికి ఒక సమగ్ర వేదిక అవసరం.

ఈ అవసరాన్ని గుర్తించిన సింహాచలం లక్ష్మణ స్వామి ఔషధ మొక్కల విజ్ఞాన శిక్షణ కేంద్రం ఏర్పాటుకు ముందడుగు వేశారు.తన ప్రాంగణాన్ని సంఘ కార్యకలాపాలకు, శిక్షణ కార్యక్రమాలకు ప్రత్యేకంగా కేటాయించడం ద్వారా తన ఆశయానికి కార్యరూపం ఇచ్చారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మన పూర్వీకులు అందించిన ఆయుర్వేద విజ్ఞానం, సంప్రదాయ వైద్య పరిజ్ఞానం మనకు లభించిన అమూల్యమైన వారసత్వమని పేర్కొన్నారు.ఆ జ్ఞానాన్ని కేవలం పుస్తకాలకే లేదా వ్యక్తిగత అనుభవాలకే పరిమితం చేయకుండా బాధ్యతాయుతంగా అధ్యయనం చేసి,నమోదు చేసి,శాస్త్రీయ అవగాహనతో భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు.

ఆయుర్వేదం అనేది కేవలం ఔషధాల వినియోగం మాత్రమే కాదని, ప్రకృతితో మానవ జీవనానికి ఉన్న అనుబంధం, ఆహారపు అలవాట్లు, ఆరోగ్యకరమైన జీవన విధానం, మూలికల పరిజ్ఞానం వంటి అనేక అంశాలను కలుపుకున్న సమగ్ర జీవన విజ్ఞానమని వివరించారు.

మూలస్థాయి నుంచి నిష్ణాతులుగా తీర్చిదిద్దే శిక్షణ..

ఈ కేంద్రం ద్వారా ఇప్పటికే అనుభవం ఉన్న సంప్రదాయ వైద్యులకు తమ పరిజ్ఞానాన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం కల్పించడంతో పాటు,కొత్తగా ఆయుర్వేదం, మూలికా వైద్యం నేర్చుకోవాలనుకునేవారికి ప్రాథమిక స్థాయి నుంచి క్రమబద్ధమైన శిక్షణ అందించనున్నట్లు లక్ష్మణ స్వామి తెలిపారు.

ఔషధ మొక్కల గుర్తింపు,వృక్ష లక్షణాలు, పెంపకం, సంరక్షణ, సంప్రదాయ వినియోగం, ఆయుర్వేద మౌలిక సూత్రాలు, శాస్త్రీయ పరిశీలన వంటి అంశాలను దశలవారీగా బోధించే విధంగా శిక్షణా ప్రణాళిక రూపొందించనున్నట్లు వెల్లడించారు.

అనుభవజ్ఞులైన సంప్రదాయ వైద్యులు, ఆయుర్వేద నిపుణులు, పరిశోధకులు, ప్రకృతి పరిరక్షణ రంగ ప్రముఖుల ఆధ్వర్యంలో తరగతులు, అవగాహన సమావేశాలు, ప్రత్యక్ష మొక్కల పరిచయ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

ప్రతి ఆదివారం లేదా ముందుగా ప్రకటించే షెడ్యూల్ ప్రకారం నిరంతర విజ్ఞాన కార్యక్రమాలు నిర్వహించాలనే లక్ష్యంతో ఈ కేంద్రాన్ని అభివృద్ధి చేయనున్నారు. శిక్షణ పూర్తిచేసిన వారికి నిర్ణీత ప్రమాణాలు, అర్హతలకు అనుగుణంగా ధ్రువీకరణ పత్రాలు అందించే విధానాన్ని కూడా రూపొందించనున్నారు.

ఔషధ మొక్కల పరిరక్షణే జీవవైవిధ్యానికి బలమైన పునాది..

ఈ సందర్భంగా జీవవైవిధ్య పరిరక్షణలో సంప్రదాయ వైద్యుల పాత్రను కూడా లక్ష్మణ స్వామి ప్రత్యేకంగా వివరించారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఒకప్పుడు విస్తృతంగా కనిపించిన ఎన్నో ఔషధ మొక్కలు నేడు కనుమరుగయ్యే పరిస్థితులు ఎదుర్కొంటున్నాయి.వాటిని గుర్తించడం, పెంచడం, సంరక్షించడం మాత్రమే కాకుండా వాటి గురించి సంప్రదాయ వైద్యుల వద్ద ఉన్న పరిజ్ఞానాన్ని కూడా భద్రపరచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

సంప్రదాయ వైద్యులు కేవలం వైద్య సేవలకే పరిమితం కాకుండా,ప్రకృతి సంరక్షకులుగా, ఔషధ వృక్ష సంపద పరిరక్షకులుగా కూడా కీలక పాత్ర పోషించగలరని వివరించారు.

నరేందర్ రెడ్డి: ఆహారమే ఔషధం అనే ప్రాచీన సూత్రాన్ని భావితరాలకు అందించాలి.

నిరామయ సంస్థ వ్యవస్థాపకులు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రాచీన ఆయుర్వేద జీవన విధానంలో వైద్య విజ్ఞానంతో పాటు ఆహారమే ఔషధం అనే గొప్ప ఆరోగ్య సూత్రానికి ఎంతో ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు.

అలనాటి మహర్షులు, ఋషులు తమ అపారమైన ఆయుర్వేద జ్ఞానాన్ని మానవాళి సంక్షేమం కోసం అందించారని, అటువంటి విలువైన విజ్ఞాన సంపదను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.ఈ దిశగా సింహాచలం లక్ష్మణ స్వామి చేస్తున్న ప్రయత్నాన్ని హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నామని తెలిపారు.గత సంవత్సరం కాలంగా లక్ష్మణ స్వామితో కలిసి పనిచేస్తూ అనేక కార్యక్రమాల్లో భాగస్వాములవుతున్నామని, ఆయన చేపట్టిన నూతన విజ్ఞాన శిక్షణ కేంద్రం ఏర్పాటు అభినందనీయమని పేర్కొన్నారు.ఇలాంటి విజ్ఞానపరమైన కార్యక్రమాలు ప్రారంభోత్సవాలకే పరిమితం కాకుండా నిరంతరం కొనసాగాలని ఆకాంక్షిస్తూ, లక్ష్మణ స్వామికి శుభాకాంక్షలు తెలియజేశారు.

జిందం కమలాకర్: సంప్రదాయ వైద్యులకు స్వర్ణయుగం రావాలి..

సంఘ కోశాధికారి జిందం కమలాకర్ మాట్లాడుతూ, సంప్రదాయ వైద్య రంగ అభివృద్ధి కోసం సింహాచలం లక్ష్మణ స్వామి చేస్తున్న కృషిని ప్రత్యేకంగా అభినందించారు.

సంఘ కార్యకలాపాలకు, సంప్రదాయ వైద్య శిక్షణకు తన ప్రాంగణాన్ని ప్రత్యేకంగా కేటాయించడం ఎంతో సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. ఇలాంటి గొప్ప ఆశయంతో పనిచేస్తున్న వ్యక్తితో కలిసి ప్రయాణించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు.

సంప్రదాయ వైద్యులకు తగిన గుర్తింపు, గౌరవం లభించే స్వర్ణయుగం రావడానికి లక్ష్మణ స్వామి చేస్తున్న కృషి ప్రశంసనీయమని కొనియాడారు. అందరూ ఐక్యంగా పనిచేస్తే సంప్రదాయ వైద్య రంగానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆకాంక్షించారు.

సంఘ కార్యవర్గ సభ్యులు చింతపాటి జగన్మోహన్ రాజు కూడా లక్ష్మణ స్వామి సేవలను ప్రశంసిస్తూ,ఈ శిక్షణ కేంద్రం సంప్రదాయ వైద్య విజ్ఞాన పరిరక్షణకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

నరసింహా: ప్రకృతికి మేలు చేసే వ్యవసాయమే భవిష్యత్తుకు మార్గం..

ఆర్గానిక్ ఇంటెలిజెన్సీ వ్యవస్థాపకులు నరసింహా మాట్లాడుతూ, ప్రకృతి ప్రసాదించిన సంపదను కాపాడుకుంటూ సేంద్రియ వ్యవసాయం, ఔషధ మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

మూలికలతో కూడిన సహజ ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వడం, ప్రకృతికి మేలు చేసే వ్యవసాయ పద్ధతులను అనుసరించడం ద్వారా మానవ ఆరోగ్యానికి, పర్యావరణానికి ప్రయోజనం కలుగుతుందని వివరించారు.ప్రకృతిని ప్రేమిస్తూ సమాజానికి ఉపయోగపడే ఆశయాలతో పనిచేసే వ్యక్తులతో పరిచయం ఏర్పడటం,కలిసి ముందుకు సాగేందుకు అవకాశం లభించడం ఆనందంగా ఉందని తెలిపారు.

మేడపై ఔషధ మొక్కల క్షేత్రం.. మీడియాకు ప్రత్యక్ష పరిచయం

ఈ కార్యక్రమంలో మరో ప్రత్యేక ఆకర్షణగా లక్ష్మణ స్వామి తన మేడపై పెంచుతున్న ఔషధ మొక్కల తోటను మీడియా ప్రతినిధులు, యూట్యూబ్ ఛానళ్ల ప్రతినిధులకు ప్రత్యక్షంగా పరిచయం చేశారు.

అక్కడ పెంచుతున్న వివిధ రకాల ఔషధ మొక్కలను ఒక్కొక్కటిగా చూపిస్తూ వాటి గుర్తింపు,వృక్ష లక్షణాలు, పెంపకం పద్ధతులు, సంప్రదాయ ప్రాధాన్యతను వివరించారు.

ఒక మొక్కను చూసి దాని పేరును తెలుసుకోవడం నుంచి దాని గురించి సమగ్రంగా అవగాహన పొందే వరకు ప్రత్యక్షంగా నేర్చుకునే అవకాశం కల్పించడం సందర్శకులను ఆకట్టుకుంది.

ప్రముఖుల సమక్షంలో భవిష్యత్తు కార్యాచరణకు దిశానిర్దేశం

ఈ కార్యక్రమంలో నిరామయ సంస్థ వ్యవస్థాపకులు నరేందర్ రెడ్డి, అమెరికా నుంచి విచ్చేసిన ఎన్నారై జయంతి రెడ్డి, ఆర్గానిక్ ఇంటెలిజెన్సీ వ్యవస్థాపకులు నరసింహా, ఆయుర్వేద పరంపర మూలిక వైద్య మహా సంఘం కోశాధికారి జిందం కమలాకర్, సంఘ కార్యవర్గ సభ్యులు చింతపాటి జగన్మోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో సంప్రదాయ వైద్య విజ్ఞాన పరిరక్షణ, ఆయుర్వేద జీవన విధాన ప్రచారం,ఔషధ మొక్కల సంరక్షణ,కొత్త తరానికి శిక్షణ, అనుభవజ్ఞుల పరిజ్ఞానాన్ని నమోదు చేయడం వంటి అంశాలపై చర్చించారు.

ప్రత్యేక ఆహ్వానితులు, ప్రముఖులు, భక్తులు తమ అభిప్రాయాలను పంచుకోవడంతో కార్యక్రమం భవిష్యత్తు కార్యాచరణకు దిశానిర్దేశం చేసే సమావేశంగా నిలిచింది.

ఒక కేంద్రం కాదు.. విజ్ఞాన ఉద్యమానికి నాంది..

ధన్వంతరి జయంతి సందర్భంగా ప్రారంభమైన ఈ శిక్షణ కేంద్రం ద్వారా సంప్రదాయ వైద్య విజ్ఞానానికి ఒక కొత్త వేదిక ఏర్పడింది. అనుభవజ్ఞులైన వైద్యుల జ్ఞానాన్ని భావితరాలకు అందించడం, కొత్తవారికి క్రమబద్ధమైన శిక్షణ ఇవ్వడం, ఔషధ మొక్కల పరిరక్షణలో ప్రజలను భాగస్వాములను చేయడం వంటి లక్ష్యాలతో ఈ కార్యక్రమం ముందుకు సాగనుంది.

సింహాచలం లక్ష్మణ స్వామి చేపట్టిన ఈ ప్రయత్నం ఒక వ్యక్తి ఆశయంగా ప్రారంభమై, సంఘటిత కృషితో మరింత విస్తృతమైన విజ్ఞాన ఉద్యమంగా ఎదగాలనే ఆకాంక్షను ఈ సందర్భంగా పలువురు వ్యక్తం చేశారు.

ఆయుర్వేద పరంపరను గౌరవిస్తూ, ప్రకృతిని పరిరక్షిస్తూ, శాస్త్రీయ అవగాహనతో విజ్ఞానాన్ని పంచుతూ ముందుకు సాగితే సంప్రదాయ వైద్య రంగానికి మరింత మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందనే సందేశంతో ఈ కార్యక్రమం ముగిసింది.

ఒక మొక్కను కాపాడటం ప్రకృతికి చేసే సేవ..ఒక వైద్యుని అనుభవాన్ని కాపాడటం విజ్ఞానానికి చేసే సేవ..ఒక తరానికి నేర్పించడం భావితరాలకు ఇచ్చే గొప్ప కనుక

ఆయోజకులు

ఆయుర్వేద పరంపర మూలిక వైద్య మహా సంఘం
వ్యవస్థాపక అధ్యక్షులు: సింహాచలం లక్ష్మణ స్వామి
సౌజన్యం: వీరాంజనేయ ఆయుర్వేద ఫార్మసీ
నారపల్లి, హైదరాబాద్
సంప్రదింపు: 9000187858
www.ayurvahini.com





అన్నదాతను కాటేసిన
వరుస తుపాన్లు!

● పంట నష్టాలతో రైతులకు తీరని వేదన..

ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే!



నవంబర్ 6 (ప్రజావినికిడి):

ప్రకృతి వైపరీత్యాలను ఆపడం మనిషి చేతుల్లో లేని పని. అయితే ముందస్తు హెచ్చరికలు, అప్రమత్తత, సమర్థవంతమైన సహాయక చర్యల ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించుకోవచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలను వరుసగా వణికించిన అర్నబ్, మురసు తుపాన్లు ఈ విషయాన్ని మరోసారి నిరూపించాయి. భారీ వర్షాలు, ప్రచండ గాలులు, వరదలతో జనజీవనం అస్తవ్యస్తమైనప్పటికీ ముందస్తు హెచ్చరికల వల్ల ప్రాణనష్టాన్ని కొంతవరకు నియంత్రించగలిగారు. కానీ రైతులకు జరిగిన అపార పంట నష్టాన్ని పూడ్చడం ఇప్పుడు ప్రభుత్వాల ముందున్న అతిపెద్ద సవాలు.అక్టోబర్ 28న ఆంధ్రప్రదేశ్ తీరాన్ని తాకిన అర్నబ్ తుపాను తీవ్ర విధ్వంసం సృష్టించింది. ప్రాథమిక అంచనాల ప్రకారం 3.52 లక్షల హెక్టార్లలో వ్యవసాయ పంటలు, మరో 23,383 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. సుమారు 4.63 లక్షల మంది రైతులు నష్టపోయారు. ఈ తుపాను కారణంగా ఏడుగురు మరణించినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. రాష్ట్రంలో ప్రాథమికంగా రూ.4,764 కోట్ల నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు.అర్నబ్ తుపాను ప్రభావం నుంచి రైతులు కోలుకోకముందే మురసు తుపాను మరోసారి విరుచుకుపడింది. నవంబర్ 3న తీరాన్ని దాటిన ఈ తుపాను కారణంగా 50,473 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. 69,828 మంది రైతులు నష్టపోయారు. వ్యవసాయ రంగానికి సంబంధించి రూ.324.22 కోట్ల నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా. ఈ తుపాను కారణంగా మరో ఇద్దరు మరణించారు. తెలంగాణలోనూ మురసు ప్రభావంతో ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట తదితర జిల్లాల్లో భారీ వర్షాలు కురిసి వరి, పత్తి పంటలు దెబ్బతిన్నాయి.ఈ విపత్తుల సమయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వినియోగించిన రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) సాంకేతిక పరిజ్ఞానం ప్రత్యేకంగా ప్రస్తావించదగినది. తుపాను తీరాన్ని తాకడానికి ఆరు రోజుల ముందుగానే ప్రజలను అప్రమత్తం చేశారు. 7.23 కోట్ల మంది మొబైల్ వినియోగదారులకు హెచ్చరికలు పంపించారు. 34,716 మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు. 2,199 తుపాను ఆశ్రయ కేంద్రాలను సిద్ధం చేశారు. వివిధ శాఖల మధ్య సమన్వయం, నిరంతర పర్యవేక్షణ, వాట్సాప్ ద్వారా ఫిర్యాదుల స్వీకరణ, తక్షణ పరిష్కారం వంటి చర్యలు విపత్తు నిర్వహణలో సాంకేతికత ప్రాధాన్యతను చాటాయి. ప్రకృతి విపత్తుల సమయంలో సరైన సమాచారం అందించడం ప్రాణాలను కాపాడే ఆయుధంగా మారుతుందని ఈ అనుభవం స్పష్టం చేసింది.తెలంగాణలోని ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం బేతుపల్లి చెరువు వద్ద చోటుచేసుకున్న ఘటన సహాయక సిబ్బంది సాహసానికి నిదర్శనం. వరద నీటిలో చిక్కుకున్న మత్స్యకారులను రక్షించేందుకు వెళ్లిన ఎస్‌డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక శాఖలకు చెందిన పది మంది సిబ్బంది పడవలు బోల్తాపడటంతో గల్లంతయ్యారు. అయితే రాత్రంతా సాగిన గాలింపు చర్యల అనంతరం ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది వారందరినీ సురక్షితంగా రక్షించారు. విపత్తుల సమయంలో సహాయక సిబ్బంది అందిస్తున్న సేవలు అభినందనీయం.అయితే తుపాన్ల వల్ల జరిగిన పంట నష్టాన్ని కేవలం గణాంకాలుగా చూడలేం. నెలల తరబడి కష్టపడి, అప్పులు చేసి, పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంట చేతికందే సమయంలో నీటిపాలైతే రైతు పరిస్థితి ఎంత దయనీయంగా ఉంటుందో అర్థం చేసుకోవాలి. ఒకవైపు పెట్టుబడి నష్టం, మరోవైపు అప్పుల భారం, ఇంకోవైపు కుటుంబ పోషణ బాధ్యతలు రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులు ఆర్థికంగా కుదేలవుతున్న పరిస్థితుల్లో వారికి అండగా నిలవడం ప్రభుత్వాల బాధ్యత.ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనకు ప్రాధాన్యత పెరుగుతోంది. వరదలు, తుపాన్లు, అకాల వర్షాలు, పంట కోత అనంతర నష్టాలకు కూడా ఈ పథకం ద్వారా బీమా రక్షణ కల్పించే నిబంధనలు ఉన్నాయి. అయితే బీమా ప్రయోజనం పొందాలంటే రైతు బీమా పరిధిలో ఉండటం, సంబంధిత పంట, ప్రాంతం నోటిఫికేషన్‌లో ఉండటం వంటి నిబంధనలు వర్తిస్తాయి. బీమా పరిహారం చెల్లింపుల్లో జాప్యం, పంట నష్టం అంచనాలపై వివాదాలు రైతులకు ఇబ్బందిగా మారుతున్నాయి. కాగితాలకే పరిమితమైన బీమా భరోసా క్షేత్రస్థాయిలో రైతుకు సకాలంలో అందినప్పుడే పథకం అసలు లక్ష్యం నెరవేరుతుంది

ఆంధ్రప్రదేశ్‌లో జలకళ..
రిజర్వాయర్లలోకి కొత్త నీరు..

నవంబర్ 6 (ప్రజావినికిడి):



ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలోని పలు జలాశయాల్లోకి కొత్తగా నీరు వచ్చి చేరింది. రాష్ట్ర జలవనరుల శాఖ గణాంకాల ప్రకారం, ప్రస్తుతం రిజర్వాయర్లలో మొత్తం 505.76 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ఇది జలాశయాల పూర్తి సామర్థ్యం 1,161.36 టీఎంసీలలో సుమారు 43.51 శాతానికి సమానం. వర్షాలు కొనసాగితే మరో 655.59 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం ఉందని అధికారులు తెలిపారు.నదీ బేసిన్ల వారీగా చూస్తే, కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టులలో అత్యధికంగా 318.27 టీఎంసీలు (42.47% సామర్థ్యం), పెన్నా బేసిన్‌లో 107.74 టీఎంసీలు (36.47%), గోదావరి బేసిన్‌లో 20.51 టీఎంసీలు (76.72%) నిల్వ ఉన్నాయి. ఇతర బేసిన్లలోని ప్రాజెక్టులలో కలిపి 58.72 టీఎంసీల నీరు ఉంది.అయితే, ప్రధాన జలాశయాల్లో నీటి నిల్వలు మిశ్రమంగా ఉన్నాయి. శుక్రవారం నాటి లెక్కల ప్రకారం, శ్రీశైలం డ్యామ్‌లో 215.81 టీఎంసీల పూర్తి సామర్థ్యానికి గాను కేవలం 51.60 టీఎంసీల (23.9%) నీరు మాత్రమే ఉంది. ఇక్కడ నీటిమట్టం 885 అడుగులకు గాను 832 అడుగుల వద్ద ఉంది. నాగార్జున సాగర్‌లో 180.91 టీఎంసీలు (58%), పులిచింతలలో 28.19 టీఎంసీల (61.6%) నీరు నిల్వ ఉంది.మరోవైపు, పెన్నా బేసిన్‌లోని సోమశిల ప్రాజెక్టులో 19.74 టీఎంసీలు (25.3%), కండలేరులో 16.70 టీఎంసీలు (24.6%) ఉన్నాయి. అదే సమయంలో, గండికోట (69.5%), గోరకల్లు (78.8%), ఏలేరు (91%) వంటి రిజర్వాయర్లలో నీటిమట్టాలు ఆశాజనకంగా ఉన్నాయి. ఇదిలా ఉండగా, నవంబరు 4 ఉదయం 8.30 గంటల నుంచి నవంబర్ 5 ఉదయం 8:30 గంటల వరకు రాష్ట్రవ్యాప్తంగా సగటున 10.3 మి.మీ వర్షపాతం నమోదైనట్లు విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. మొత్తం మీద రాష్ట్రంలో నీటి నిల్వలు పెరిగినప్పటికీ, శ్రీశైలం వంటి కీలక ప్రాజెక్టులు నిండాలంటే భారీ వర్షాలు అవసరమని స్పష్టమవుతోంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

గావస్కర్, కోహ్లీ సరసన జింబాబ్వే కెప్టెన్ బెన్నెట్!

కెప్టెన్‌గా తొలి టెస్టులోనే అజేయ శతకం.. అరుదైన రికార్డు సొంతం



హరారే: జింబాబ్వే యువ క్రికెటర్, కెప్టెన్ బ్రియాన్ బెన్నెట్ అరుదైన ఘనత సాధించాడు. అఫ్గానిస్థాన్‌తో జరుగుతున్న తొలి టెస్టులో కెప్టెన్‌గా బరిలోకి దిగిన అతడు అద్భుతమైన బ్యాటింగ్‌తో అజేయ శతకం నమోదు చేశాడు. 128 పరుగులతో నాటౌట్‌గా నిలిచి జట్టుకు అండగా నిలిచాడు. దీంతో భారత క్రికెట్ దిగ్గజాలు సునీల్ గావస్కర్, విరాట్ కోహ్లీ వంటి ఆటగాళ్ల సరసన చోటు సంపాదించాడు.కెప్టెన్‌గా తొలి టెస్టులోనే సెంచరీ సాధించడం అంత సులభమైన విషయం కాదు. ఒత్తిడిని అధిగమిస్తూ జట్టును ముందుండి నడిపించడమే కాకుండా, బ్యాటింగ్‌లోనూ సత్తా చాటడం బెన్నెట్ ప్రత్యేకతగా నిలిచింది. ఈ ఘనత సాధించిన ప్రపంచ క్రికెటర్ల జాబితాలో అతడు 35వ ఆటగాడిగా చేరాడు.గతంలో భారత దిగ్గజాలు సునీల్ గావస్కర్, విరాట్ కోహ్లీతో పాటు విజయ్ హజారే, శుభ్‌మన్ గిల్ కూడా కెప్టెన్‌గా తమ తొలి టెస్టులోనే శతకాలు సాధించారు. ఇప్పుడు బెన్నెట్ కూడా ఈ ప్రతిష్ఠాత్మక జాబితాలో చేరడం విశేషం. జింబాబ్వే క్రికెట్ చరిత్రలోనూ అతడి ఇన్నింగ్స్ ప్రత్యేక గుర్తింపు పొందింది.ఈ మ్యాచ్‌లో మరో జింబాబ్వే బ్యాటర్ బ్రెండన్ టేలర్ కూడా అద్భుతంగా రాణించాడు. అతడు 131 పరుగులతో శతకం సాధించడంతో జింబాబ్వే బ్యాటింగ్ పటిష్టంగా సాగింది. ఒకే ఇన్నింగ్స్‌లో ఇద్దరు ఆటగాళ్లు శతకాలు సాధించడం జట్టుకు మరింత బలాన్నిచ్చింది.కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టిన తొలి టెస్టులోనే శతకంతో మెరిసిన బెన్నెట్ తన ప్రతిభను మరోసారి నిరూపించుకున్నాడు. భవిష్యత్తులో జింబాబ్వే క్రికెట్‌కు కీలక ఆటగాడిగా ఎదిగే అవకాశాలున్నాయని ఈ ప్రదర్శన చాటిచెబుతోంది.



రెండో వన్డేకు వరుణుడి ముప్పు!

- వర్షంతో భారత్ ప్రాక్టీస్ రద్దు.. వెల్లింగ్టన్‌లో మ్యాచ్ జరుగుతుందా?

వెల్లింగ్టన్: భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య శనివారం వెల్లింగ్టన్ వేదికగా జరగనున్న రెండో వన్డేకు వర్షం ముప్పు పొంచి ఉంది. ప్రస్తుతం వెల్లింగ్టన్‌లో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండటంతో భారత జట్టు శుక్రవారం నిర్వహించాల్సిన ప్రాక్టీస్ సెషన్‌ను రద్దు చేసుకుంది. మరోవైపు న్యూజిలాండ్ జట్టు ఇండోర్ స్టేడియంలో సాధన చేసింది.శనివారం కూడా వర్షం కురిసే అవకాశాలు 60 శాతంగా ఉన్నట్లు వాతావరణ అంచనాలు వెల్లడిస్తున్నాయి. మ్యాచ్ ప్రారంభ సమయానికి వర్షం పడే సూచనలు ఉండటంతో ఆట ఆలస్యమయ్యే అవకాశం ఉంది. సాయంత్రం కొంతసేపు వర్షం తగ్గినా, రాత్రికి మళ్లీ వర్షం కురిసే సూచనలున్నాయి. దీంతో మ్యాచ్ పూర్తిగా జరిగే అవకాశాలపై సందేహాలు నెలకొన్నాయి.ఆక్లాండ్ వేదికగా జరిగిన తొలి వన్డేలోనూ వర్షం పలుమార్లు అంతరాయం కలిగించింది. అయినప్పటికీ భారత్ డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ప్రస్తుతం ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 1-0 ఆధిక్యంలో ఉంది. రెండో వన్డేలోనూ గెలిచి ఆధిక్యాన్ని పెంచుకోవాలని టీమిండియా భావిస్తుండగా, సిరీస్‌ను సమం చేయాలని న్యూజిలాండ్ పట్టుదలగా ఉంది. అయితే ఈ పోరులో వరుణుడు ఎలాంటి పాత్ర పోషిస్తాడో చూడాలి.

ఫీల్డింగ్‌లో కోహ్లీకి తిరుగులేదు!

బంతి దిశను ముందే పసిగట్టడమే అతడి ప్రత్యేకత.. రోహిత్ చురుకుదనానికీ కోచ్ ప్రశంసలు!



వెల్లింగ్టన్: క్రికెట్‌లో బ్యాటింగ్, బౌలింగ్‌తో పాటు ఫీల్డింగ్ కూడా జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా క్లిష్ట పరిస్థితుల్లో అద్భుతమైన క్యాచ్‌లు పట్టడం, మెరుపు వేగంతో రనౌట్లు చేయడం మ్యాచ్ ఫలితాన్నే మార్చగలవు. ఈ విషయంలో టీమిండియా స్టార్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ మరోసారి తమ ప్రత్యేకతను చాటుకున్నారు. న్యూజిలాండ్‌తో జరిగిన తొలి వన్డేలో వీరిద్దరూ ప్రదర్శించిన ఫీల్డింగ్ ప్రతిభపై భారత ఫీల్డింగ్ కోచ్ సుభదీప్ ఘోష్ ప్రశంసలు కురిపించారు.ఆక్లాండ్ వేదికగా జరిగిన తొలి వన్డేలో భారత జట్టు సమష్టి ప్రదర్శనతో ఆకట్టుకుంది. వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్‌లో డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో టీమిండియా ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్‌ను భారత బౌలర్లు, ఫీల్డర్లు సమర్థంగా కట్టడి చేశారు. కివీస్ జట్టు 185 పరుగులకే పరిమితమైంది. ఈ మ్యాచ్‌లో బౌలర్ల ప్రదర్శనతో పాటు ఫీల్డర్ల చురుకుదనం కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ముఖ్యంగా విరాట్ కోహ్లీ అందుకున్న అద్భుతమైన క్యాచ్ అభిమానులను ఆకట్టుకుంది. బంతి బ్యాట్‌కు తగిలిన వెంటనే దాని గమనాన్ని అంచనా వేసి, సరైన సమయంలో స్పందిస్తూ కోహ్లీ క్యాచ్‌ను అందుకున్నాడు. ఈ ప్రదర్శన వెనుక ఉన్న కారణాన్ని ఫీల్డింగ్ కోచ్ సుభదీప్ ఘోష్ వివరించారు. కోహ్లీకి కవర్, పాయింట్ స్థానాల్లో ఫీల్డింగ్ చేసిన అపార అనుభవం ఉందని, అందువల్ల బంతి ఏ దిశగా వెళ్లే అవకాశం ఉందో అతడు ముందుగానే అంచనా వేయగలడని తెలిపారు.కోహ్లీకి ఆటపై ఉన్న అవగాహన, బంతి గమనాన్ని త్వరగా గుర్తించే సామర్థ్యం అతడి ఫీల్డింగ్‌కు ప్రధాన బలమని కోచ్ పేర్కొన్నారు. కేవలం వేగంగా కదలడం మాత్రమే మంచి ఫీల్డింగ్ కాదని, బంతి బ్యాట్‌కు తగలకముందే దాని దిశను అంచనా వేయడం కూడా ఎంతో ముఖ్యమని వివరించారు. కోహ్లీ విషయంలో ఈ లక్షణాలు స్పష్టంగా కనిపిస్తాయని కొనియాడారు.ఇక రోహిత్ శర్మ కూడా తొలి వన్డేలో తన చురుకుదనాన్ని ప్రదర్శించాడు. న్యూజిలాండ్ బ్యాటర్‌ను రనౌట్ చేయడంలో కీలక పాత్ర పోషించాడు. బంతి స్క్వేర్ లెగ్ వైపు వెళ్లే అవకాశాన్ని ముందుగానే గుర్తించి, ఆ దిశగా వేగంగా కదిలాడని కోచ్ వెల్లడించారు. రోహిత్ సమయస్ఫూర్తితో వ్యవహరించడం వల్లే ఆ రనౌట్ సాధ్యమైందని ప్రశంసించారు.విదేశీ పర్యటనల్లో ఫీల్డింగ్ చేయడం అంత సులభం కాదని సుభదీప్ ఘోష్ అభిప్రాయపడ్డారు. ఒక్కో దేశంలో మైదానాల పరిమాణం, వాతావరణ పరిస్థితులు, పిచ్ స్వభావం భిన్నంగా ఉంటాయని చెప్పారు. వాటికి అనుగుణంగా ఆటగాళ్లు తమ ఫీల్డింగ్ స్థానాలను, కదలికలను మార్చుకోవాల్సి ఉంటుందని సూచించారు. సరైన మానసిక సంసిద్ధతతో పాటు బంతి దిశను గుర్తించిన వెంటనే తొలి అడుగు వేయడం అత్యంత కీలకమని వివరించారు.టీమిండియా ఫీల్డింగ్‌లో క్యాచింగ్, గ్రౌండ్ ఫీల్డింగ్, ఆటగాళ్ల చురుకుదనం మెరుగ్గా ఉన్నాయని కోచ్ సంతృప్తి వ్యక్తం చేశారు. జట్టులోని ప్రతి ఆటగాడు ఫీల్డింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టడం వల్ల సమష్టి ప్రదర్శన సాధ్యమవుతోందని పేర్కొన్నారు.మొత్తానికి తొలి వన్డేలో కోహ్లీ అద్భుతమైన క్యాచ్, రోహిత్ కీలక రనౌట్ భారత జట్టు ఫీల్డింగ్ సామర్థ్యాన్ని మరోసారి చాటిచెప్పాయి. బ్యాటింగ్‌లో పరుగులు చేయడమే కాకుండా, ఫీల్డింగ్‌లోనూ మ్యాచ్ గమనాన్ని మార్చగల ఆటగాళ్లుగా వీరిద్దరూ తమ ప్రత్యేకతను నిరూపించుకున్నారు. న్యూజిలాండ్‌తో మిగిలిన మ్యాచ్‌ల్లోనూ ఇదే జోరు కొనసాగించాలని టీమిండియా అభిమానులు ఆశిస్తున్నారు.

ఆస్ట్రేలియా జట్టు కన్సల్టెంట్ కోచ్‌గా మైఖేల్ హస్సీ

● యాషెస్, వన్డే ప్రపంచకప్‌పై ప్రత్యేక దృష్టి.. టీ20 జట్టుకు సలహాదారుడిగానూ బాధ్యతలు



సిడ్నీ: ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు కోచింగ్ బృందంలోకి మాజీ స్టార్ బ్యాటర్ మైఖేల్ హస్సీ తిరిగి చేరాడు. అతడిని జాతీయ జట్టుకు కన్సల్టెంట్ కోచ్‌గా క్రికెట్ ఆస్ట్రేలియా నియమించింది. రాబోయే రెండేళ్లలో జరగనున్న కీలక అంతర్జాతీయ టోర్నీలను దృష్టిలో పెట్టుకుని ఈ నియామకం చేపట్టింది. 2027లో ఇంగ్లండ్‌తో జరిగే ప్రతిష్ఠాత్మక యాషెస్ సిరీస్, అదే ఏడాది జరిగే వన్డే ప్రపంచకప్ కోసం హస్సీ తన సేవలు అందించనున్నాడు.అంతేకాకుండా 2028లో అమెరికాలోని లాస్‌ఏంజెలెస్‌లో జరిగే ఒలింపిక్స్, టీ20 ప్రపంచకప్ కోసం ఆస్ట్రేలియా టీ20 జట్టుకు సలహాదారుడిగా వ్యవహరించనున్నాడు. టీ20 ఫార్మాట్‌లో జట్టు ప్రణాళికలు, ప్రత్యర్థుల బలాబలాల విశ్లేషణ, ఆటగాళ్ల ఎంపిక, వారి ప్రదర్శన మెరుగుపరిచే అంశాల్లో కీలక సూచనలు చేయనున్నాడు.ఆస్ట్రేలియా జట్టు ఇటీవల టెస్టు క్రికెట్‌లో బ్యాటింగ్ వైఫల్యాలతో ఇబ్బందులు ఎదుర్కొంటోంది. దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్టు సిరీస్‌లో 2-1తో ఓటమి పాలవడంతో బ్యాటింగ్ విభాగంపై విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో అనుభవజ్ఞుడైన హస్సీ సేవలను వినియోగించుకోవాలని క్రికెట్ ఆస్ట్రేలియా నిర్ణయించింది.51 ఏళ్ల హస్సీ ఆస్ట్రేలియా తరఫున 79 టెస్టులు, 185 వన్డేలు, 38 టీ20లు ఆడాడు. అంతర్జాతీయంగా 300కు పైగా మ్యాచ్‌ల్లో ప్రాతినిధ్యం వహించాడు. అద్భుతమైన బ్యాటింగ్ నైపుణ్యంతో 'మిస్టర్ క్రికెట్'గా గుర్తింపు పొందాడు. ఆటకు వీడ్కోలు పలికిన తర్వాత కోచింగ్ రంగంలోనూ తనదైన ముద్ర వేశాడు. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు దీర్ఘకాలం బ్యాటింగ్ కోచ్‌గా పనిచేశాడు. 2022లో టీ20 ప్రపంచకప్ గెలిచిన ఇంగ్లండ్ జట్టు కోచింగ్ బృందంలోనూ సభ్యుడిగా ఉన్నాడు. ఇటీవల ది హండ్రెడ్ టోర్నీలో వెల్ష్ ఫైర్ జట్టుకు కోచ్‌గా వ్యవహరించాడు.ఆస్ట్రేలియా ప్రధాన కోచ్ ఆండ్రూ మెక్‌డొనాల్డ్ హస్సీ నియామకంపై హర్షం వ్యక్తం చేశాడు.

కేకేఆర్ అభిమానుల ద్వేషాన్ని భరించలేకపోయా!

శుభ్‌మన్ గిల్ సెంచరీ చేసిన ప్రతిసారీ నాపై ట్రోలింగ్.. మనసులోని బాధను బయటపెట్టిన వెంకటేశ్ అయ్యర్



న్యూఢిల్లీ: ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ (కేకేఆర్) అభిమానుల నుంచి ఎదురైన విమర్శలు, సోషల్ మీడియా ట్రోలింగ్‌పై భారత ఆల్‌రౌండర్ వెంకటేశ్ అయ్యర్ తొలిసారి మనసు విప్పాడు. శుభ్‌మన్ గిల్‌ను కేకేఆర్ జట్టు వదులుకుని తనను కొనసాగించిన నిర్ణయంతో అప్పట్లో అభిమానులు తనను లక్ష్యంగా చేసుకున్నారని వెల్లడించాడు. గిల్ ఎప్పుడు సెంచరీ చేసినా కేకేఆర్ అభిమానుల పేజీల్లో తనపై విమర్శలు వెల్లువెత్తేవని ఆవేదన వ్యక్తం చేశాడు.మాజీ భారత క్రికెటర్ ఆకాశ్ చోప్రా నిర్వహించిన పాడ్‌కాస్ట్‌లో వెంకటేశ్ అయ్యర్ ఈ విషయాలను వెల్లడించాడు. 2022 ఐపీఎల్ మెగా వేలానికి ముందు కేకేఆర్ జట్టు తనను రూ.8 కోట్లకు రిటైన్ చేసుకుని, శుభ్‌మన్ గిల్‌ను వదులుకుంది. అనంతరం గుజరాత్ టైటాన్స్ గిల్‌ను తమ జట్టులోకి తీసుకుంది. అప్పటి నుంచి అభిమానుల నుంచి తనకు విమర్శలు ఎదురవుతున్నాయని అయ్యర్ తెలిపాడు.గిల్ సెంచరీ చేసిన ప్రతిసారీ కేకేఆర్ అభిమానులు సామాజిక మాధ్యమాల్లో 'బంగారం కోసం వెతుకుతూ వజ్రాన్ని కోల్పోయాం' అంటూ వ్యాఖ్యలు చేసేవారని చెప్పాడు. చాలా కాలంగా ఇలాంటి ద్వేషపూరిత వ్యాఖ్యలను ఎదుర్కొంటున్నానని, ఇప్పటికీ ఆ పరిస్థితి కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశాడు.తనకు ఎదురైన విమర్శలపై స్పందిస్తూ.. జట్టు ఆటగాళ్లను కొనసాగించాలా? వద్దా? అనే నిర్ణయం పూర్తిగా యాజమాన్యానిదేనని స్పష్టం చేశాడు. తాను ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, తనను కొనసాగించాలనే నిర్ణయాన్ని ఎందుకు తిరస్కరించాల్సి వస్తుందని ప్రశ్నించాడు. ఆటగాళ్లను ఎంపిక చేయడం, వేలంలో ఖర్చు చేయడం వంటి అంశాలు జట్టు యాజమాన్యం పరిధిలోకి వస్తాయని వివరించాడు.కేకేఆర్ జట్టు గతంలో సూర్యకుమార్ యాదవ్, శ్రేయస్ అయ్యర్ వంటి ఆటగాళ్లను కూడా వదులుకుందని గుర్తుచేశాడు. అనంతరం వారిద్దరూ భారత జట్టుకు నాయకత్వం వహించే స్థాయికి ఎదిగారని పేర్కొన్నాడు. గతంలో తీసుకున్న నిర్ణయాలను ప్రస్తుత ఫలితాలతో పోల్చి విమర్శించడం సులభమేనని, కానీ ఆ సమయంలో యాజమాన్యం పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటుందని అభిప్రాయపడ్డాడు.ఇక 2025 ఐపీఎల్ వేలంలో కేకేఆర్ వెంకటేశ్ అయ్యర్‌ను రూ.23.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. అయితే 2026 సీజన్‌కు ముందు అతడిని విడుదల చేయడంతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్టులోకి చేరాడు. కేకేఆర్‌తో తనకు భావోద్వేగ అనుబంధం ఉన్నప్పటికీ, వృత్తిపరమైన ఆటగాడిగా కొత్త జట్టుకు అలవాటు పడాల్సిందేనని చెప్పాడు.ఆర్‌సీబీ అభిమానుల క్రికెట్ పట్ల అభిమానం, జట్టు పట్ల చూపించే ప్రేమ తనను ఆశ్చర్యపరిచాయని వెంకటేశ్ తెలిపాడు. మ్యాచ్‌లకు ముందు కొందరు అభిమానులు ఆర్‌సీబీ జెర్సీని పూ జించడం చూశానని, వారి అభిమానం మరో స్థాయిలో ఉంటుం దని పేర్కొన్నాడు. కేకేఆర్ నుంచి ఆర్‌సీబీకి మారిన తర్వాత కొత్త వాతావరణంలో తనకు మంచి అనుభవం ఎదురైందని వెల్లడించాడు.ఒక ఆటగాడికి జట్టు ఎంపికలో ఎలాంటి పాత్ర ఉం డదని, యాజమాన్య నిర్ణయాలకు అతడిని బాధ్యుడిగా చేయడం సరికాదని వెంకటేశ్ అయ్యర్ వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి. ఆట గాళ్ల ప్రదర్శనను విమర్శించే హక్కు అభిమానులకు ఉన్నప్పటికీ, వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుని ద్వేషపూరిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదనే చర్చకు ఈ వ్యాఖ్యలు తెరలేపాయి.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

చంద్రయాన్ విడుదలకు సిద్ధం

- ఈ నెల 13న ప్రేక్షకుల ముందుకు.. ట్రైలర్ విడుదల



'రాజు వెడ్స్ రాంబాయి' చిత్ర విజయంతో మంచి గుర్తింపు పొందిన నిర్మాత వేణు ఊడుగుల సమర్పణలో మరో ఆసక్తికరమైన చిత్రం 'చంద్రయాన్' ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమా ఈ నెల 13న భారీ స్థాయిలో థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం చిత్రబృందం ట్రైలర్‌ను విడుదల చేసింది. వినూత్నమైన కథాంశం, ఆసక్తికరమైన సన్నివేశాలతో ట్రైలర్ ప్రేక్షకుల్లో సినిమాపై అంచనాలను పెంచుతోంది.ఈ చిత్రంలో శివకుమార్ ధీకొండ, స్వప్న ప్రియ దర్శిని, రవి శివతేజ, వంశీధర్, లోకేష్, బలగం సత్యనారాయణ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సింబ స్క్రీన్ స్టోరీస్ పతాకంపై ప్రవీణ్ మొలక నిర్మించగా, శ్రీనాథ్ చంద్రశేఖర్ దర్శకత్వం వహించారు.**వినూత్న ప్రయోగంతో ఆసక్తికర కథనం**గూగుల్ సహాయంతో రాకెట్ తయారు చేసి చంద్రుడిపైకి వెళ్లాలని నలుగురు యువకులు ప్రయత్నాలు ప్రారంభిస్తారు. అందుకోసం తమకు అందుబాటులో ఉన్న వస్తువులతోనే రాకెట్ తయారీకి సిద్ధమవుతారు. రాకెట్‌కు ఇంధనంగా తవుడును ఉపయోగించడం, చంద్రుడిపై వాతావరణంలో జీవించగలదో లేదో తెలుసుకునేందుకు కోడిని అద్దెకు తీసుకురావడం వంటి సన్నివేశాలు వినోదాన్ని పంచుతున్నాయి. సైన్స్‌కు సైతం కొత్త మలుపులు ఇచ్చేలా ఈ యువకుల ప్రయోగాలు సాగుతాయి.అయితే వారి ప్రయత్నాలను గ్రామస్థులు మరో కోణంలో చూస్తారు. రాకెట్ ప్రయోగం గ్రామానికి కీడు చేస్తుందని భావించి వ్యతిరేకిస్తారు. ఎవరూ తమ ప్రయోగాలను నమ్మకపోవడం, ప్రోత్సహించకపోవడం వంటి పరిస్థితుల మధ్య ఆ నలుగురు యువకులు తమ ప్రయత్నాలను కొనసాగిస్తారు. ఈ క్రమంలో గ్రామంలో హత్య ఘటన వెలుగులోకి రావడం, బాబా భాస్కర్ పాత్ర పరిచయం కావడం కథలో ఉత్కంఠను పెంచుతున్నాయి.ఎలాంటి ప్రోత్సాహం లేకపోయినా తమకు దొరికిన వస్తువులతో రాకెట్‌ను ఎలా తయారు చేశారు? వారి ప్రయోగం ఎంతవరకు విజయవంతమైంది? నిజంగానే చంద్రుడిపైకి ప్రయాణించారా? అనే ప్రశ్నలను రేకెత్తిస్తూ ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. వినోదంతో పాటు ఉత్కంఠను కలిగించే అంశాలు సినిమాలో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి.ఈ చిత్రానికి పుల్లారావు దాసరి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహించగా, శ్రీధర్ మేస్త్రి, మందర్ పస్నేకర్ నిర్మాణ రూపకల్పన చేశారు. శ్రీనివాస బి. ఛాయాగ్రహణం, హర్ష ప్రవీణ్ సంగీతం అందించారు. ఈ నెల 13న విడుదల కానున్న 'చంద్రయాన్' ప్రేక్షకులను ఏ మేరకు ఆకట్టుకుంటుందో చూడాలి.

'మహాకాళి' శక్తికి ప్రతీకగా..
'అయిగిరి నందిని'

- భక్తి భావాలతో తొలి పాట విడుదల



ఆర్‌కేడీ స్టూడియోస్ నిర్మిస్తున్న 'మహాకాళి' చిత్రం నుంచి తొలి పాట 'అయిగిరి నందిని'ని చిత్రబృందం విడుదల చేసింది. ఆదిశంకరాచార్యులు రచించిన ప్రసిద్ధ స్తోత్రానికి శక్తిమంతమైన సంగీత రూపం అందించారు. మహాకాళి అమ్మవారి ఉగ్రశక్తి, దివ్య తేజస్సును ప్రతిబింబించేలా ఈ పాటను రూపొందించారు.స్మరణ్ సాయి స్వరపరిచి, సంగీత రూపకల్పన చేయగా.. అనిలా రాజీవ్, గీతా మాధురి, సాయి చరణ్ గాత్రాన్ని అందించారు. ఇప్పటికే విడుదలైన అక్షయ్ ఖన్నా యుద్ధ నినాద టీజర్‌కు మంచి స్పందన లభించింది. ఆయన నటన, తెరపై కనిపించిన తీరు సినిమాపై అంచనాలను పెంచాయి. తాజాగా విడుదలైన పాటతో చిత్రంలోని భక్తి, ఆధ్యాత్మిక కోణాన్ని పరిచయం చేశారు.ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి పూజ అపర్ణ కొల్లూరు దర్శకత్వం వహిస్తున్నారు. భారతీయ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాల నేపథ్యంలో భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు.

ప్రతి అమ్మాయి కీర్తి పాత్రతో అనుబంధం పెంచుకుంటుంది

- 'ఇట్లు అర్జున' కథానాయిక అనస్వర రాజన్



హీరో నాగార్జున సమర్పణలో, వెంకీ కుడుముల నిర్మాణంలో తెరకెక్కిన 'ఇట్లు అర్జున' చిత్రంలో కీర్తి పాత్ర ప్రతి అమ్మాయికి దగ్గరగా ఉంటుందని కథానాయిక అనస్వర రాజన్ తెలిపారు. ఈ చిత్రం నవంబర్ 13న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఆమె సినిమా విశేషాలను పంచుకున్నారు.తెలుగులో తాను తొలిసారిగా అంగీకరించిన సినిమా 'ఇట్లు అర్జున' అని, ఇందులో కీర్తి పాత్ర ఎంతో అమాయకంగా, ఉత్సాహంగా ఉంటుందని చెప్పారు. ఇప్పటివరకు చేసిన పాత్రలతో పోలిస్తే ఇది చాలా భిన్నమైన అనుభూతినిచ్చిందన్నారు. హీరో అర్జున్‌కు మాటలు రాకపోవడం, అతడు తన ప్రేమను ఎలా వ్యక్తం చేస్తాడన్నదే కథలో ఆసక్తికరమైన అంశమని పేర్కొన్నారు.దర్శకుడు మహేష్ ఉప్పల కథను తెరకెక్కించిన విధానం తనకు నచ్చిందని, హీరోగా పరిచయమవుతున్న అనీష్ మూగవాడి పాత్రకు పూర్తి న్యాయం చేశారని ప్రశంసించారు. ఈ సినిమా కోసం ఇద్దరం ప్రత్యేకంగా సాధన చేశామని తెలిపారు.

'మదరాసి రబ్బరు బొమ్మ'తో 'టైసన్ నాయుడు' పాటల సందడి ప్రారంభం

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నేహా శెట్టి జంటగా ఫోక్ పాట విడుదల

భీమ్స్ సిసిరోలియో సంగీతానికి ఆకట్టుకుంటున్న ప్రేక్షకులు


బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా, సాగర్ కె. చంద్ర దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'టైసన్ నాయుడు' సినిమా నుంచి తొలి పాట 'మదరాసి రబ్బరు బొమ్మ' విడుదలైంది. 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మిస్తున్న ఈ చిత్రానికి హరీష్ కట్టా కార్యనిర్వాహక నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇందులో సాయి శ్రీనివాస్ మునుపెన్నడూ కనిపించని మాస్ లుక్‌లో శక్తిమంతమైన పోలీసు అధికారిగా నటిస్తున్నారు. నేహా శెట్టి కథానాయికగా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్, ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభించింది.తాజాగా విడుదలైన 'మదరాసి రబ్బరు బొమ్మ' పాటతో చిత్ర సంగీత ప్రయాణం ప్రారంభమైంది. భీమ్స్ సిసిరోలియో స్వరపరిచిన ఈ పాట జానపద శైలిలో ఉత్సాహభరితమైన బాణీలు, వేగవంతమైన సంగీతంతో ఆకట్టుకుంటోంది. పల్లె వాతావరణాన్ని ప్రతిబింబించేలా రూపొందించిన ఈ పాటలో వినోదంతో పాటు మాస్ ఆకర్షణను జోడించారు.సురేష్ గంగుల అందించిన సాహిత్యం పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. హీరో, హీరోయిన్ మధ్య సరదాగా సాగే ప్రేమ సంభాషణలను ఆయన పదాలతో అందంగా ఆవిష్కరించారు. నల్గొండ గద్దర్ నర్సన్న, రోహిణి సొరట్ తమ గంభీరమైన గాత్రంతో పాటకు మరింత ఉత్సాహాన్ని అందించారు.**ఆకట్టుకున్న జంట నృత్యాలు**



పాట చిత్రీకరణలో బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నేహా శెట్టి రంగుల జానపద దుస్తుల్లో కనిపించారు. సాయి శ్రీనివాస్ తన ఉత్సాహభరితమైన నృత్యాలతో ఆకట్టుకోగా, నేహా శెట్టి కూడా అందమైన నృత్య కదలికలతో అలరించారు. ఇద్దరి మధ్య తెరపై కనిపించిన జోడీ, నృత్యాల సమన్వయం పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విజయ్ పోలాకి నృత్య రూపకల్పన చేశారు. ఈ సినిమా విడుదల తేదీని చిత్రబృందం త్వరలో ప్రకటించనుంది.

మరో పవర్‌ఫుల్ పాత్రలో కమల్ హాసన్.. 'సండియార్'గా సరికొత్త అవతారం

విలక్షణ నటుడు కమల్ హాసన్ మరోసారి పవర్‌ఫుల్ పాత్రతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. దర్శకుడు ఎస్.యు. అరుణ్ కుమార్ తెరకెక్కిస్తున్న పూర్తి స్థాయి యాక్షన్ డ్రామాలో ఆయన నటిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి 'సండియార్' అనే టైటిల్‌ను ఖరారు చేస్తూ చిత్రబృందం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఇందులో కమల్ హాసన్ గతంలో ఎన్నడూ కనిపించని రఫ్ అండ్ ఇంటెన్స్ లుక్‌లో దర్శనమిచ్చారు.**రక్తపు మరకలతో ఆసక్తికర ఫస్ట్‌లుక్**



ఫస్ట్‌లుక్‌లో కమల్ హాసన్ ఉప్పు మిరియాల రంగు జుట్టు, బూడిద రంగు గడ్డంతో సరికొత్తగా కనిపిస్తున్నారు. ముదురు గోధుమ రంగు చొక్కా ధరించి వాహనం కిటికీకి ఆనుకుని గంభీరమైన చూపులతో కనిపించిన ఆయన రూపం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వాహనంపై కనిపిస్తున్న రక్తపు మరకలు పోస్టర్‌కు మరింత ఉత్కంఠను జోడిస్తున్నాయి. హింసాత్మక పరిస్థితుల మధ్య సాగే బలమైన పాత్రలో ఆయన కనిపించబోతున్నారనే ఆసక్తిని ఈ పోస్టర్ కలిగిస్తోంది.'సండియార్' అనే టైటిల్ ధైర్యం, తెగువ, శక్తిమంతమైన వ్యక్తిత్వానికి ప్రతీకగా నిలుస్తోంది. కమల్ హాసన్ లుక్, ఆయన ముఖంలోని తీవ్రత, శరీర భాష చూస్తుంటే రాజీ పడని మనస్తత్వం కలిగిన వ్యక్తి పాత్రలో కనిపించనున్నట్లు అర్థమవుతోంది. ఫస్ట్‌లుక్ విడుదలతోనే ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది.**భారీ సాంకేతిక బృందంతో నిర్మాణ**'సేతుపతి', 'చిత్తా' వంటి విమర్శకుల ప్రశంసలు పొందిన చిత్రాలను తెరకెక్కించిన ఎస్.యు. అరుణ్ కుమార్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్, టర్మరిక్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ పతాకాలపై కమల్ హాసన్, ఆర్. మహేంద్రన్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా, సునీల్ కె.ఎస్ ఛాయాగ్రహణ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అన్బరివ్ యాక్షన్ కొరియోగ్రాఫర్లుగా, అమృతా రామ్ వస్త్రాల రూపకర్తగా పనిచేస్తున్నారు. యాక్షన్, ఉత్కంఠభరిత కథాంశంతో రూపొందుతున్న ఈ చిత్రం కమల్ హాసన్ అభిమానుల్లో భారీ అంచనాలను పెంచుతోంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613